## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ　وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 20

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

17 మే 2018, 01 రమజాన్ 1439 హి.ఖ, 17 హిజ్రత్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهْرُ رَمَضَانَ الَّذِيْۤ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ؕ (سورۃ البقرۃ:186)

" మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశాలతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరించబడెను. కనుక మీలో ఎవరైన ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. "

**(బఖ్రహ్ :186)**

జీవితము ఏదో ఒక రకముగా గడుస్తూనే ఉంటుంది. అధికశాతం ఒంటరిగానే జీవించడం జరుగుతుంది. కాని దేవుని ప్రేమలో, అభిమానంలో గడిచిపోయే జీవితమే శుభప్రదమైన జీవితము........ ఒకవేళ తమ కర్మలతో భూమ్యాకాశములను నింపినను, కాని ఆ కర్మలలో అంకితభావం లేనిచో వాటికి ఏ మాత్రం విలువ లేదు. మానవుడు సత్యవంతుడు, అంకితభావం కలవాడుగా మరనంత వరకు అతని నమాజ్‌లు కూడ అతనిని నరకంనకే తీసుకవెళ్ళునని దైవ గ్రంథము ద్వారా తెలుస్తుంది..... అబ్దుల్ లతీఫ్‌గారి ఆదర్శమును ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకొనుము. వారి ద్వారా ఏ విధమైన సత్యత, విధేయతకు చెందిన లక్షణాలు బహిర్గతమైనవో చూడండి. ఈ ఆదర్శమునే అల్లాహ్ తాలా మీకోసం నిశ్చయించెను.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అబ్దుల్ లతీఫ్ గారిని రాళ్ళతో కొట్టి అమరున్ని చేసిన రోజు వారికి ఎంత బాధ కలిగినదో, వారిని రాళ్ళతో కొట్టి అమరున్ని చేయుటకు ఒక మైదానంనకు తీసుక రావడం జరిగింది. ఆ సన్నివేశంను చూడడం కోసం ఆ మైదానంలో ఒక ప్రపంచం వేచి ఉన్నది. కాని ఆ రోజు తనలో ఎంతో ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను కల్గి ఉన్నది. ఒకవేళ వారి జీవితమంతయు ఒకవైపు, ఆ ఒక్కరోజు మరోవైపు వేసి చూసినచో ఆ రోజు యొక్క ప్రాముఖ్యత, ప్రాధాన్యత అధికమగును. జీవితము ఏదో ఒక రకముగా గడుస్తూనే ఉంటుంది. అధికశాతం ఒంటరిగానే జీవించడం జరుగుతుంది. కాని దేవుని ప్రేమలో, అభిమానంలో గడిచిపోయే జీవితమే శుభప్రదమైన జీవితము. ఉదాహరణకు చూసుకున్నచో ఒక వ్యక్తి వద్ద ఆరగించడానికి రుచికరమైన వంటకాలు, సౌందర్యవంతమైన భార్యలు, అతి విలువైన ప్రయాణ సాధనాలు ఉండి, పనులు చేయుటకు సేవకులు, పనివారు ఎల్లప్పుడు వారికి అందుబాటులో ఉంటున్నచో, అతని అంతము చివరికి ఏమగును?. ఈ సు:ఖాలు, భోగభాగ్యాలు శాశ్వతమైనవా?. అలా ఎన్నడు కాదు. చివరికి అన్ని అంతరించిపోవును. పురుష సంకల్ప జీవితంను చూసి దేవదూతలు కూడ ఆశ్చర్యపోవాలి. వారి స్థిరత్వమును, స్వచ్ఛతను, విధేయతను చూసి దేవదూతలు కూడ విస్మయం చెందాలి. అల్లాహ్ తాలా పురుషసంకల్ప జీవితం లేని వారిని ఇష్టపడడు. ఒకవేళ తమ కర్మలతో భూమ్యాకాశములను నింపినను, కాని ఆ కర్మలలో అంకితభావం లేనిచో వాటికి ఏ మాత్రం విలువ లేదు. మానవుడు సత్యవంతుడు, అంకితభావం కలవాడుగా మరనంత వరకు అతని నమాజ్‌లు కూడ అతనిని నరకంనకే తీసుకవెళ్ళునని దైవ గ్రంథము ద్వారా తెలుస్తుంది. పూర్తి స్వచ్ఛతను, అంకితభావంను కలుగనంత వరకు కపటము వ్రేళ్లతో బయటకు వెళ్ళదు. పూర్తి విధేయుడిగా మారిన తరువాతయే సత్యత, స్వచ్ఛత లభించును. విషపూరితమైన దాంబికత్వము, పిరికితనం కూడ దాని వలన దూరమవుతుంది.

నేటి కాలము కష్టములతో కూడినది. ఏ యువకుడు కూడ ప్రస్తుతం నాకు 18,19 సంవత్సరాల వయస్సుయే కదా, ఇంకా చాలా జీవితం మిగిలి యున్నదని భావించకూడదు. ఆరోగ్యవంతుడు తన ఆరోగ్యమును చూసి గర్వించకూడదు. అదే విధముగా సు:ఖ శాంతులు, భోగభాగ్యాలు కలిగిన వ్యక్తులు తమ భోగభాగ్యాలను చూసి త్రుల్లి పడకూడదు. కాలం మారుతుంది. ఇదే చివరి కాలం. అల్లాహ్ తాలా సత్యవంతున్ని, దుష్టుడిని పరిక్షించాలని నిశ్చయించుకున్నాడు. కావున సత్యవంతులు వారి అంకితభావంను నిరూపించుకోవలసిన సమయమిది. చివరి అవకాశంను కల్పించడం జరిగింది. ఈ అవకాశం మరల తిరిగి రాదు. అవతారపురుషుల భవిష్యవాణులన్ని ఈ కాలమునకు చెందినవే. అందుకే సత్యతను నిరూపించుకొనుటకు, సేవలు చేసుకొనుటకు మానవజాతికి ఈ చివరి అవకాశంనే కల్పించడం జరిగింది. దీని తరువాత ఎలాంటి అవకాశం లభించదు. ఈ అవకాశంను దుర్వినియోగం చేసుకున్న వారి కన్న దురదృష్టవంతులు మరేవరు ఉంటారు.

బైఅత్ చేసినామని కేవలం నోటితో పలుకడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. అల్లాహ్ తాలా మిమ్ములను సత్యవంతులుగా తీర్చిదిద్దమని దుఆలు చేయండి, అందుకు అనుగుణముగా ప్రయత్నించండి. ఈ విషయంలో నిర్లక్ష్యం అలసత్వంను వహించకూడదు. ఎల్లప్పుడు చురుకగా ఉండవలెను. నేను బోధించిన బోధనలను తూచ తప్పకుండా పాటించుటకు ప్రయత్నించగలరు. నేను చూపిన మార్గమునే అనుసరించుము. అబ్దుల్ లతీఫ్‌గారి ఆదర్శమును ఎల్లప్పుడు తమ ముందు ఉంచుకొనుము. వారి ద్వారా ఏ విధమైన సత్యత, విధేయతకు చెందిన లక్షణాలు బహిర్గతమైనవో చూడండి. ఈ ఆదర్శమునే అల్లాహ్ తాలా మీకోసం నిశ్చయించెను. పరస్పరం కలుసుకొనుము. ఈ ప్రపంచం కొన్ని రోజులకు చెందినదే. ఒకరోజు నేను ఉండను, మీరు ఉండరు, మరేవరు ఉండరు. అలాంటి ఒక రోజు తప్పక వచ్చును. ఇదంతయు అడివిగా వదిలివేయబడును. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత మదీనా ఎలా మారింది. అన్ని స్థితులలో మార్పులు ఉండును. కావున అట్టి మార్పును గుర్తుంచుకొనుము. తుది క్షణాలను గూర్చి ఆలోచించుము. రాబోవు తరాల వారు మీ వైపు చూసేదరు. మీ నడవడికనే చూసేదరు. ఒకవేళ మీరు పూర్తి సత్యతతో నా బోధనలను అనుసరించనిచో రాబోవు తరాల వారిని నాశనం చేసినవారగుదురు.

మానవుని స్వభావంలోనే అనుసరించు లక్షణం గలదు. అతడు ఉదాహరణతో త్వరగా పాఠం నేర్చుకుంటాడు. ఒక త్రాగుబోతు ఇతరులను త్రాగకూడదని, ఒక వ్యభిచారి మరొకరితో వ్యభిచారం చేయకూడదని, ఒక దొంగ మరొకరితో దొంగతనం చేయకూడదని ఉపదేశం చేసినచో ఇతరులకు ఆ ఉపదేశం ఎంతటి ప్రయోజనంను కలిగించును. పైగా వీడు పెద్ద వెదవా, స్వయముగా వీడు ఆ పనులను చేస్తూ ఇతరులను చేయకూడదని హెచ్చరిస్తున్నాడని ఇతరులు తిట్టుకొందురు. ఒకరు స్వయముగా చెడుకు అలవాటు పడి ఇతరులను చెడు చేయకుము అని తెల్పినచో వాస్తవానికి అతడు ఇతరులను మోసం చేయుచున్న వాడగును. ఇతరులకు హితోపదేశం చేయువారు స్వయముగా ఆచరించనిచో వారు అవిశ్వాసులగుదురు. తమ ఘటణలను ఉదాహరణగా వదిలివెళ్ళడం జరుగుతుంది. ఇలాంటి ఉపదేశాల వలన ప్రపంచానికి చాలా పెద్ద నష్టటం వాటిల్లును.

**(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 516-518).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం** :- ( రమజాన్ మాసము దృష్ట్యా జూలై 3, 2015 నాటి జుమా ప్రసంగంను అందించడం జరుగుతుంది)

అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఆదేశించిన ఆదేశములను గుర్తుంచుకొనుట, వాటిని స్మరించుకొనుట, గుర్తు చేయవలసిన బాధ్యత గల వారు ఇతరులకు గుర్తు చేయుట, విశ్వాసుల జమాఅత్ యొక్క కర్తవ్యము. నేను తెల్పినట్లు ఆ ఆదేశాలను ఇతరులకు గుర్తింపజేయుట, గుర్తుజేయుట, గుర్తుజేయు బాధ్యత గలవారిలో మనలోని మురబ్బీలు లేదా పదవిదారులైన వారందరున్నారు. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ వ్యవస్థలో కేంద్ర వ్యవస్థతో పాటు ఉపశాఖల వ్యవస్థ కూడ గలదు. అనంతరం జమాఅత్ వ్యవస్థలో కూడ, ఉపశాఖల వ్యవస్థలో కూడ జాతీయ స్థాయి నుండి ప్రాంతీయ, వీధి స్థాయి వరకు పదవిదారులున్నారు. విస్తృతముగా ఖిలాఫత్ బాధ్యతల పట్ల ఖిలాఫత్‌కు గట్టి సహాయకులై తమ బాధ్యతలను నిర్వర్తించునని ప్రతి పదవిదారునితో ఆశించబడును. ఈ విషయమును మురబ్బీలు, పదవిదారులందరు అర్థము చేసుకొన్నచో జమాఅత్‌లో ఒక విప్లవాత్మక మార్పు సంభవించవచ్చును. అల్లాహ్ తాలా ఆదేశములను గుర్తు చేయించుట, లేదా అల్లాహ్ తాలా నాకు పాక్షికముగా, పూర్తిగా జీవితమును అంకితము చేయు అనుగ్రహము కలిగించి జమాఅత్ సేవ అవకాశము ప్రసాదించి నందున మొట్టమొదటగా నేనెంత వరకు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుటకు కృషి చేయుచున్నాను, తద్వారా నేను ఇతరులకు ఆయా ఆదేశములను గుర్తు చేయించగల వాడనైదునని నన్ను నేను పరిశీలించుకోవలెనను భావము ఏర్పడవలెను. నేను కేవలము ఇతరలకు గుర్తు చేయించుచున్నాను, కాని నా ఆచరణ అందుకు విరుద్ధముగా యుండి లేదా దూరముండినచో ఇది చాలా భయంకరమైన స్థితి. చాలా పశ్చత్తాపము అవసరముండును. సాధారణముగా పశ్చత్తాపము చేయుచుండవలెను, కాని ఈ విషయము పట్ల మరింత పశ్చత్తాపము అవసరముండును.

ఉపదేశించుట నా కార్యవ్యము కాదని మనలోని ఏ పదవిదారుడు భావించకూడదని ఇచట నేను స్పష్టము చేయదలచితిని. ప్రతి కార్యదర్శి, అతడు అతిథ్య కార్యదర్శి అయినను లేదా ఉపశాఖలలో ప్రజా సేవా కార్యదర్శి అయినను లేదా ఆటల పర్యవేక్షకుడైనను అతడు ఏ విధముగానైనను సేవ చేయుచున్నచో తమ ఆదర్శములను నెలకొల్పుట తప్పనిసరి. ఇది జరిగినచో మస్జిదులలో నమాజుల హాజరు అయినను లేదా ఇతర త్యాగములు లేదా ప్రజా హక్కుల విషయమైనను, అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్‌లోని 50% సభ్యులు అల్లాహ్ తాలా ఆదేశములను పాటించువారగుదురు. ప్రతి స్థాయిలో సేవ చేయుచున్న వ్యక్తి నేనెంత వరకు ఈ ఆదేశములను పాటించుచున్నాని ఆత్మ పరిశీలన చేసుకోవలెను. వీటిని స్మరించుకొంటూ తమ స్థితిని మెరుగుపరచుకుంటూ ఇతరులకు చూపవలెను. నేను నాలో పవిత్ర మార్పులు చేసుకొనుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసినానని ప్రకటించుకొను ప్రతి అహ్మది అల్లాహ్ తాలా ఆదేశములను చూచుచు, గుర్తు చేసుకొంటూ, స్మరించుకొనుట కర్తవ్యముగా భావించవలెను. మనము ఇటుల చేయడం మొదలు పెట్టినచో ఒక గొప్ప విప్లవమును సృష్టించగలము. స్వీయ సవరణయే కాక ప్రపంచానికి నిజమైన సద్గుణముల ప్రమాణములను చూపవచ్చును. కనుక ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. అల్లాహ్ తాలా ఆదేశములను వెతికి వెతికి వాటిని పాటించవలెను.

ఒక విశ్వాసి విశిష్టతలు కావలెనను కొన్ని విషయములను నేను గత ఖుత్బాలో ప్రస్తావించియుంటిని. నేడు కూడ నేను కొన్ని విషయములను ప్రవేశపెట్టెదను. దాసుల సంస్కరణకు రమజాన్ మాసము ఒక పెద్ద కారణమగును. ఈ మాసము ఒక వైపు మనకు మన ఆరాధనల వైపు శ్రద్ధ కలిగించుచు మన బలహీనతలను కూడ గుర్తు చేయుచు వాటిని దూరము చేసుకొనుటకు కూడ ఈ మాసము కారణమగును. కనుక ఈ మాసములో మనము మన బలహీనతలను గుర్తించుచు, అల్లాహ్ తాలా ఆదేశములను స్మరించుకొనుచు, తమ సంస్కరణ చేసుకోవలెను. ఒక వేళ మనము పూర్తిగా ప్రయత్నించనిచో రమజాన్ మాసపు ఉదయపు నిష్టపూరితమైన ఆహారము, సాయంత్రపు నిష్టనువిడుచు సమయపు ఆహారముల నుండి ప్రయోజనం పొందవలెనని ఆశించినను, అవి మన ఆధ్యాత్మిక, శిక్షణా ప్రమాణాలను వృద్ధిచెందించుటలో ఎలాంటి ఆచరణాత్మక ప్రభావాన్ని చూపించలేవు. అలాంటి వారి పరిస్థితి ఎట్లుండుననగా కొందరిని ఉపవాసములు ఉండమనగా సాకులు చూపుదురు, నఫిల్ నమాజ్, తరావీహ్ నమాజ్ కొరకు ఆహ్వానించగా సాకులు చూపుదురు, నమాజ్‌లు సల్పమని అడిగిన, సామూహికంగా సల్పమని అడిగిన సాకులు చూపుదురు, కాని ఉపవాసపు నిష్టా విడుచు సమయంలో రమ్మని చెప్పగా ఎందుకు రాము మేమింక మార్గభ్రష్టులము కాలేదు అందురు. కావున మనలో ఎవ్వరు కూడ ఇలాంటి విశ్వాసులు కాకూడదు. ఇలాంటి వారే ధర్మాన్ని నవ్వుల పాలు చేయుదురు. ఇది ముసల్మానుల పరిస్థితులను హాస్యం కన్న మిక్కిలి క్లిష్టంగా చూపుతున్నది. అల్లాహ్ తాలా వీరిని కరుణించు గాక! కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించువారి ప్రమాణములు చాలా ఉన్నతమై, గొప్ప స్థాయి కలిగియుండవలెను.

సరియైన కారణము లేనిదే ఉపవాసములను కూడ విడిచిపెట్టకూడదు. రమజాన్ ఉద్దేశమైన ఆరాధనను కూడ ఉత్తమ రీతిలో నిర్వర్తించుటకు కృషి చేయవలెను. ఇదే విధముగా రమజాన్‌లో పవిత్ర ఖురాన్ అధికముగా పఠించుట కూడ (దైవ ప్రవక్త) పద్ధతే. మరియు జిబ్రాయీల్ అలైహిస్సలాం ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి రమజాన్ మాసంలో ఖుర్ఆన్‌ను పఠింప జేయించేవారు. (సహీ బుఖారి, కితాబ్ బద వుల్ వహీ, బాబ్ కైఫ కాన బదవుల్ వహీ ఇలా రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం.....హదీస్ 6) ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. అందులోని ఆదేశములను అన్వేషించుచు తమపై అన్వయించుకోవలసిన అవసరముంది.

తరావీహ్ నమాజ్‌ను విధిగా చేయబడకున్నను హజ్రత్ ఉమర్ రజిఅల్లాహ్ తాలా అన్‌హు తహజ్జుద్ నమాజ్ సల్పలేని వారి కోసం నఫిల్ ఆరాధనల పుణ్యం చేకూర్చడం కొరకు ఏర్పాటు చేయడమైనది. నఫిల్ నమాజ్ కూడ సల్పినట్లు ఉంటుంది, ఖారీల ద్వారా ఖుర్ఆన్‌ను విన్నట్లు ఉంటుంది. నేటి కాలంలో సమయం చాలా తక్కువ దొరకుతుంది కావున కొన్ని రకాతులైన తప్పకుండ సల్పవలెయును. ఉపవాస దీక్ష ఉండుటకు నిద్ర నుండి మేల్కొనగానే అనవసరపు విషయాలు మాట్లాడుటకు బదులు ముందుగా నఫిల్ నమాజ్ సల్పవలెయును. తరావీహ్ ఉపవాసంతో తప్పని నిబంధన కాదు. అదేవిధముగా తహజ్జుద్ కూడ తప్పని నిబంధన కాదు, కాని నవాఫిల్ తప్పకుండ సల్పవలెను. విశ్వాసులకు సాధారణ రోజులలో కూడ తహజ్జుద్ సల్పమని ఆదేశము గలదు, లేదా సూచన గలదు. ఈ వివరణ నేను ఎందుకిచ్చాననగా మిత్రులొకరు ఉపవాసం ఉండేవారు తప్పకుండా 8 రకాతుల తరావీహ్ సల్పవలెయును, లేదా తహజ్జుద్ సల్పవలెయును. అని నాతో తెల్పిరి. అందుకే తహజ్జుద్ లేదా తరావీహ్ ఉపవాసం కొరకు నిబంధన కాదని వివరించుచున్నాను. ఆరాధనలు తప్పనిసరి. ఎప్పుడు సమయం లభించిన నవాఫిల్‌లు సల్పవలెయును. ఉపవాసంతో అనుసంధానమైనది ఒకటి గలదు. అది ఖుర్ఆన్ పఠనము. ఇది ప్రవక్త గారి పద్ధతియే. అందుకే ప్రతి ఒక్కరు పవిత్ర ఖురాన్ పఠనము వైపు ప్రత్యేకముగా శ్రద్ధ వహించవలెను. నమాజ్, ఆరాధన సాధారణముగా ప్రతి విశ్వాసి కర్తవ్యమని నేను చెప్పినాను. కాని రమజాన్‌లో ఆయా ఆరాధనల, నమాజులలో మరింత సౌందర్యమును పుట్టించుటకు ప్రయత్నించవలెను. ఇదే విధముగా అధికాధికముగా తమ నాలుకలను దైవ స్మరణతో తడి చేసుకొంటుండవలెను.

ఈ రమజాన్ మాసపు వాతవరణంలో ఒకవేళ మనలో ఎవరైన నమాజ్‌ల పట్ల, ఆరాధనల పట్ల అశ్రద్ధ కనబర్చినచో దానిని దూరం చేస్తు ఈ ప్రత్యేకమైన ఆజ్ఞను నిరంతరం మన జీవిత భాగంగా చేసుకొనుటకు ప్రయత్నించాలి. కేవలం రమజాన్ వరకే ఈ ఆజ్ఞను పాటించకూడదు, లేదా ఈ ఆజ్ఞ రమజాన్ కొరకే ప్రత్యేకించ బడలేదు. ఒక విశ్వాసి ఈ ఆజ్ఞను ఎల్లప్పుడు పాటించవలెయును. అందుకే మనలో ప్రతి ఒక్కరు నమాజ్‌లు మరియు ఆరాధనలు అల్లాహ్ యొక్క ప్రాథమిక ఆజ్ఞలలో ఒక ఆజ్ఞ అని అర్థం చేసుకొనవలెయును. ఇది రమాజాన్ మాసము, శుభప్రదమైన మాసము, దు:ఆలు స్వీకరించబడు మాసము, అని మనలో అనేకులకు ఆరాధనల వైపు శ్రద్ధ కల్గుచున్నది. కావున అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహములను, మరియు ఈ మాసము నుండి ప్రయోజనములు పొందువారము కావలెయును. అల్లాహ్ తాలా చూపు మన హృదయముల లోతుల వరకు గలదని గుర్తుంచుకోవలెను. అతడు మన ఉద్దేశమును ఎరుగును. మన కర్మలను మన ఉద్దేశముల ప్రకారము చూడును. అల్లాహ్ తాలా భీతిని ఏర్పరచుకొను ఉద్దేశముతో మస్జిదులను ఆవాసపరచుచు ఆరాధనల వైపు దృష్టి సారించవలెను. తర్వాత ఈ మాస ఆరాధనలను జీవిత భాగములుగా చేసుకొనుటకు ప్రయత్నించవలెను. తహజ్జుద్ అలవాటు పడినచో లేదా పగలు అదనపు నమాజులు సలుపు అలవాటు పడినచో ఈ అలవాటును శాశ్వతముగా అవలంభించుటకు కృషి చేయవలెను. అల్లాహ్ తాలా పవిత్ర ఖురాన్‌లో ఇట్లు నుడివెను. యా అయ్యుహన్నాసుబుదూ రబ్బకుముల్లజీ ఖలఖకుమ్ వల్లజీన మిన్ ఖబ్లికుమ్ లఅల్లకుమ్ తత్తఖూన్ (అల్‌బఖరహ్:22)

**(9వ పేజిలో చదువుము. )**

# జుమా ప్రసంగము

నేడు ప్రపంచములో నలు వైపులలో అశాంతి, అరాచకము రాజ్యమేలుతున్నది. కొన్ని చోట్ల మతము పేరున అశాంతి ప్రజ్వరిల్లుచున్నచో మరికొన్ని చోట్ల ప్రాపంచిక శక్తి, ఆధిపత్యము సాధించుకొనుటకు అశాంతి రగులుచున్నది. ఒకవైపు బీదరికము, ధనికత్వమును ఎదురించినందుకు అశాంతి ఏర్పడుచుండగా, మరో వైపు రాజకీయ సమితుల ప్రభుత్వ అధికారాలను కైవసం చేసుకొనుటకు అశాంతి, పీడనము ఏర్పడుచున్నది. ఇంకా గృహములలో చిన్న చిన్న విషయముల వలన వివాదములు, విభేదములు ఏర్పడుచుండగా, ఒకరు మరొకరి హక్కులు చెల్లించనందున వివాదములు, పీడనము ఏర్పడుచున్నది. కొన్ని ప్రాంతాలలో వంశపరమైన ఆధిక్యతను నిరూపించుటకు పీడనము సృష్టించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

బైఅత్ తరువాత స్థితులు ఎలా ఉండాలి?, అందుకోసము ఎలాంటి విధానాన్ని అనుసరించాలి? అనే విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌నకు పదే పదే ఉపదేశించిరి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పలు పంక్తులను నేనిప్పుడు వినిపిస్తాను. అవి మనందరికి ఇటు వైపు శ్రద్ధ కలిగించును. కనుక మనము వీటి వైపు దృష్టి సారించవలెను. ఇంతకు ముందు అనేక సార్లు విన్నాము లేదా చదివినామని భావించకూడదు. ఏ విధముగా ఎంతగా పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ స్థితులలో మార్పులను మెరుగుపరచుకోవాలని సూచించారో తమ జమాఅత్ తమ ఉద్ధేశమును మరచిపోకూడదని, బైఅత్ తరువాత వారిలో చెడు చేరకూడదని, మరల అంధకారము వైపు పోకూడదని వారికి గల ఆందోళనను తెలుపును.

దేవుని అనుగ్రహమును పొందుటకు పరిపూర్ణ స్థాయిలో విధేయతను కనబర్చుతూ, అందుకు అనుగుణముగా నడుచుకోవడం కూడ తప్పనిసరి. మరల వారిట్లు తెల్పిరి. దాని ఉదాహరణ ఏ విధముగా ఉండుననగా కేవలం నాలికతో తీపి, పంచదారా అని అన్నంత మాత్రమున నోరు తీపి కాదు. తీపి తిన్నప్పుడే నోరు తీయబడును. అదే విధముగా అల్లాహ్ తాలా పట్ల గల ప్రేమను కేవలం మాటలతో వ్యక్తపర్చి, ఆచరణాత్మకముగా దూరమున్నచో దానితో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ప్రాపంచిక ప్రాముఖ్యత గల భారంను వదిలివేసి కేవలం ధార్మికతకు ప్రాధాన్యత నిచ్చినప్పుడే ఆచారణాత్మక సాధ్యమగును. ధార్మికతకు అధిక ప్రాధాన్యత నివ్వాలి. మరల వారు ఇలా హెచ్చరించిరి. ఒకవేళ మీలో విశ్వాసం, నమ్మకం లేనిచో మీరు అసత్య వంతులగుదురు. ఇలాంటి స్థితిలో వారు శత్రువుల కన్న ముందే నాశనమైపోవుదురు. అల్లాహ్ తాలా మోసపోడు. అతనిని ఎవరు మోసం చేయలేరు. అందుకోసమే మీరు స్వచ్ఛతను, నిజాయితిని అలవర్చుకొనుము.”

మనందరము నిజమైన అహ్మదీయులు అగుటకు, వారి (అ) బోధనలను ఆచరించువారిగా అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించువారమగుదుము గాక! అతని ప్రీతిని పొందువారమగుదుము గాక! తమను సంస్కరించుకొను వారమగుదుము గాక! తమ విద్యను పెంపొందించుకొను వారమగుదుము గాక! అల్లాహ్ తఆలా దాసుల హక్కులను చెల్లించు వారమగుదుము గాక! అల్లాహ్ తఆలా ముస్లిములకు సత్బుద్ధి ప్రసాదించుగాక! ఇతరులతో సహాయము పొందే బదులు వీరు తమ తీర్పులు తామే తీసుకొందురుగాక! ముస్లిములు ఈ హింసలో పాల్గొనే బదులు ఇస్లాం నిజమైన బోధన మేరకు ప్రేమ, అనురాగము, సోదరభావ విద్యను పాటించుచు అల్లాహ్ తఆలా హక్కు చెల్లించువారగుదురు గాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 ఏప్రిల్ 2018 ( 13 షహదత్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు ప్రపంచములో నలు వైపులలో అశాంతి, అరాచకము రాజ్యమేలుతున్నది. కొన్ని చోట్ల మతము పేరున అశాంతి ప్రజ్వరిల్లుచున్నచో మరికొన్ని చోట్ల ప్రాపంచిక శక్తి, ఆధిపత్యము సాధించుకొనుటకు అశాంతి రగులుచున్నది. ఒకవైపు బీదరికము, ధనికత్వమును ఎదురించినందుకు అశాంతి ఏర్పడుచుండగా, మరో వైపు రాజకీయ సమితుల ప్రభుత్వ అధికారాలను కైవసం చేసుకొనుటకు అశాంతి, పీడనము ఏర్పడుచున్నది. ఇంకా గృహములలో చిన్న చిన్న విషయముల వలన వివాదములు, విభేదములు ఏర్పడుచుండగా, ఒకరు మరొకరి హక్కులు చెల్లించనందున వివాదములు, పీడనము ఏర్పడుచున్నది. కొన్ని ప్రాంతాలలో వంశపరమైన ఆధిక్యతను నిరూపించుటకు పీడనము సృష్టించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. మరో ప్రక్క తమ హక్కులు సాధించుకొనుటకు తప్పుడు పద్ధతిని అవలంభించి పీడనము, అశాంతిని సృష్టించుటకు కృషి జరుగుచున్నది. సారాంశమేమనగా ఎటు చూచినా అశాంతి, పీడనము ప్రపంచమును పీడించుచున్నది. దీనితో పేదలు సురక్షితముగా లేరు, ధనికులు కూడ సురక్షితముగా లేరు. ధనిక దేశాలు కూడ దీనితో సురక్షితముగా లేవు పేద దేశములు కూడ దీనితో సురక్షితముగా లేవు. తనను తాను ప్రగతి చెందినవారిగా భావించుచున్న వ్యక్తి ఇది విద్య, వివేకము, కాంతి కాలమని భావించును. కాని వాస్తవముగా అంధకారములో మునిగి వున్నారు. అల్లాహ్ తఆలాను విస్మరించి ప్రపంచమును పొందుట, దానినే తమ ఆరాధ్య దైవముగా, పోషకునిగా భావించి వినాశన గుండము వైపు వెళ్లుటయే కాక దానికి సమీపములో వున్నారు. ఇలాంటి పరిస్థితులలో ముస్లిమేతర దేశాలు ప్రపంచ రంగులలో మునిగిపోవడం సమంజసమేనని ఒక ప్రాపంచికుడు భావించవచ్చును. ఎందుకనగా వారి ధర్మము గతంలోనే పరివర్తనం చెందినది. వారిని అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించడానికి వారి ధర్మము వారి కొరకు ఎలాంటి పరిపూర్ణమైన మార్గదర్శనం లేదు. కాని ఆశ్చర్యకరమైన విషయమేమనగా ముస్లిముల వద్ద ఒక గొప్ప, సంపూర్ణ ధర్మ గ్రంథము తన అసలు స్థితిలో ఉన్నప్పటికి, విభేదాలను దూరం చేయడం కోసం అల్లాహ్ తన వాగ్దానము మేరకు ఈ కాలపు ఇమామ్‌ను పంపినప్పటికి, ముస్లిములు విభేదాలను, పీడనమును దూరము చేయవలసిన ఆ అవతారుని మాటలు వినే బదులు, అతన్ని ఆశ్రయించే బదులు అధిక ముస్లింలు అశాంతికి కారకులగుచున్న పండితులనే అనుసరిస్తున్నారు. ప్రపంచములో గల పీడనమును అంతము చేయుటకు, పరస్పరం ప్రేమానురాగము, సోదరభావము సృష్టించుటకు, అల్లాహ్ తఆలాను గుర్తించుటకు అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన వ్యవస్థ వైపు ముస్లిములు ఎలాంటి శ్రద్ధ చూపడం లేదు. అందుకే నేడు ముస్లిం ప్రపంచము అందరికంటే ఎక్కువ అశాంతిని ఎదుర్కొంటున్నది. వారి మత పెద్దలు, రాజకీయ నాయకులు

వారిని అంధకారములోకి నెట్టుచున్నారు. ఒకే దేశములో నివసించుచున్న నగరవాసులు పరస్పరం రక్తపాతానికి పాల్పడుచున్నారు. ఈ అవకాశమును సద్వినియోగం చేసుకుంటూ ముస్లిమేతరులు ముస్లిం వర్గములను అంతర్యుద్ధానికి ప్రోత్సహిస్తూ తమ స్వార్ధములను పొందుటకు యుద్ధ సామాగ్రి కూడ అందించుచున్నారు. సైన్యము కూడ సహాయము చేయుచున్నది. ఇది చాలా పెద్ద సమస్య. ఈ స్థితి మనందరిని సాధారణ ముస్లిములందరి కొరకు దుఆ చేయాలని సూచించుచునట్లే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనలో చూడదలచిన ఆచరణాత్మక, ఆధ్యాత్మిక మార్పులు కూడ సృష్టించుకోవలసిన అవసరమున్నది. వారు మనలో చూడదలచిన ఆచరణాత్మక స్థితులు మనలోని లేనిచో అశాంతి, పీడనమును ఎదుర్కొంటున వర్గములో మనము కూడ చేరే అవకాశమున్నది.

బైఅత్ తరువాత స్థితులు ఎలా ఉండాలి?, అందుకోసము ఎలాంటి విధానాన్ని అనుసరించాలి? అనే విషయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌నకు పదే పదే ఉపదేశించిరి. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పలు పంక్తులను నేనిప్పుడు వినిపిస్తాను. అవి మనందరికి ఇటు వైపు శ్రద్ద కలిగించును. కనుక మనము వీటి వైపు దృష్టి సారించవలెను. ఇంతకు ముందు అనేక సార్లు విన్నాము లేదా చదివినామని భావించకూడదు. ఏ విధముగా ఎంతగా పదే పదే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ స్థితులలో మార్పులను మెరుగుపరచుకోవాలని సూచించారో తమ జమాఅత్ తమ ఉద్దేశమును మరచిపోకూడదని, బైఅత్ తరువాత వారిలో చెడు చేరకూడదని, మరల అంధకారము వైపు పోకూడదని వారికి గల ఆందోళనను తెలుపును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" నేడు ప్రపంచములో అంధకారము, దుర్మార్గము, నిర్లక్ష్యము రాజ్యమేలుచున్నందున జమాఅత్ సభ్యులు దైవభీతిని అలవర్చుకోవలెను. ప్రపంచములో నేడు అల్లాహ్ తఆలా ఆదేశములకు గౌరవము లేదు. హక్కులు, ఆదేశములను లెక్క చేయడం లేదు." మన హక్కులు ఏమిటి, వాటిని మనమెలా చెల్లించాలి, వాటి కొరకు ఎలాంటి ఆదేశాలు గలవు, ఎలాంటి ఉపదేశాలు చేయబడినవి అనే విషయములను గూర్చి కూడ వారికి తెలియదు. " ప్రపంచము, దాని కార్యక్రమాలలో మితిమీరిన ఆసక్తిని పెంచుకున్నారు. ఏమాత్రం నష్టం వాటిల్లినా ధార్మికతత్వమును వీడుతారు. అల్లాహ్ తఆలా హక్కులను నెరవేర్చడమను వీడెదరు. ఈ విషయాలన్ని ఏవేని వ్యాజ్యాలు గాని, వారసులు ఆస్థి పంపకాలు చేసుకునే సమయంలో గాని బయటపడుతుంటాయి. స్వార్థముతో పరస్పరం వ్యవహరిస్తారు. తుచ్ఛ కోరికలను ఎదురించడంలో ఎంతో బలహీనులుగా వుంటారు." చిన్న సంఘటనపై కూడ మానసిక కోరికలకు తలొగ్గుతారు. "వారిని అల్లాహ్ తఆలా బలహీనం చేసినచో వారు పాపమునకు సాహసించరు." ఒకవేళ వారు పాపములు చేయడం లేకున్నచో అది కేవలం వారి బలహీనతల వలనే అనగా పట్టుబడిపోతామని, శిక్షించబడుతామనే భయం వారిని వెంటాడుతుంది. "కాని బలహీనత కొంచెం దూరమై పాపమునకు అవకాశము లభించినచో పాపమునకు పాల్పడుతారు. నేడు ప్రపంచ నలుమూలలను మీరు అన్వేషించినచో నిజమైన దైవభీతి కనుమరుగైనదని మీకు తెలియును. నిజమైన విశ్వాసము లేనే లేదు. కాని వారి నిజమైన దైవభీతి, విశ్వాసమును వృథా కానివ్వకూడదని అల్లాహ్ తఆలా ఆశించినందున పంట పూర్తిగా నాశనమగుచున్నదని గ్రహించి మరో పంటను తప్పక పండించ సాగాడు." ఒక తరం నాశనమగుచున్నప్పుడు, ఒక పంట నాశనమగుచున్నప్పుడు మరో తరం వారిని, మరో పంటను పండించాలని చూస్తాడు. ఇక్కడ పంట అనగా ఒక తరం, కొంత మంది ప్రజలు. వారు చెడిపోయినచో వారు ఉన్నటువంటి సమాజం కూడ చెడిపోతుంది. అందుకే అల్లాహ్ తాలా మరొక సమాజంను సృష్టించుటకు, మరొక తరంను పుట్టించుటకు సిద్దపడును. " కాని పవిత్ర ఖుర్ఆన్ అదే తాజా వంట రూపంలో గలదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. إِنَّا نَحْنُ نَزَّلْنَا الذِّكْرَ وَإِنَّا لَهُ لَحَافِظُونَ (అల్ హజర్ : 10)" అనగా మేమే ఈ స్మరణ (ఖుర్ఆన్)ను అవతరింపజేసితిమి మేమే దానిని రక్షింతుము. ఇట్లనిరి. "హదీసులు కూడ చాలా వున్నాయి. శుభములు కూడ గలవు. కాని హృదయములలో విశ్వాసము, ఆచరణాత్మక స్ఫూర్తి లేనే లేదు. ఈ విషయములు మరల పుట్టాలని అల్లాహ్ తఆలా నన్ను పంపెను. ఈ మైదానము ఖాళీగా వుండుటను చూసి, ఈ మైదానం ఎన్నడు ఖాళిగా ఉండాలని అల్లాహ్ ఇష్ట పడలేదు." ఒకవేళ చెడు ప్రభలుచున్నచో, దేవుని దైవత్వం, అతని పౌరుషం రెండు ఈ మైదానంను మరల భర్తీ చేయుటకు, ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చే వారిని, ధర్మమునకు ప్రాధాన్యత నిచ్చేవారిని , ధార్మిక సిద్ధాంతాలను అనుసరించే వారిని అధికముగా సృష్టించాలని నిశ్చయించుకొనెను. " ఈ మైదానమును ఖాళిగా ఉండటను, ప్రజలు ఈ మైదానం నుండి దూరముగా ఉండుటకు ఇష్టపడలేదు. కావున వారికి ప్రత్యర్థులుగా మరొక నూతన సమాజంను సృష్టించాలని అల్లాహ్ ఆశించెను. అందుకే దైవభీతితో కూడిన జీవితమును పొందగలరని మేము ప్రచారము చేయుచున్నాము."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 395-396, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నిజమైన బైఅత్ చేసినచో జీవితులలో చేరవలెను. ఆధ్యాత్మిక జీవితులలో చేరవలెను. లేనిచో ఎలాంటి ప్రయోజనం లేదు. కేవలం నోటితో నూతన సమాజీకులమని మనం ప్రకటించుకున్నచో మనం నూతన సమాజీకులము కాగలమా?. అలా ఎన్నడు కాదు. అందుకోసం ఆచరణలో మార్పు, నిజమైన నిష్టాపరత చాలా ముఖ్యం. అప్పుడే మనం నిజమైన ఇస్లాం వాస్తవికతను అర్థం చేసుకున్న నూతన సమాజీకుమని పిలుపించుకొనుటకు అర్హులమగుదుము. , అప్పుడే మనం అల్లాహ్ తాలా ప్రీతిని పొందినవార మగుదుము. అప్పుడే మనం మన బైఅత్ వాగ్దానమును నెరవేర్చిన వారమగుదుము.

ఇస్లాం వాస్తవికత ఏమిటి? దానిని మనమెట్లు పొందవచ్చును. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. " అల్లాహ్ తఆలా ఆదేశములన్నిటిని పాటించుటయే ఇస్లాం అనబడును. దాని సారాంశము అల్లాహ్ తఆలాకు నిజమైన, సంపూర్ణ విధేయులుగా కావడమే. తమ ఉనికిని మొత్తం అల్లాహ్ తఆలాకు అప్పగించువారే ముస్లిములు. مَنْ أَسْلَمَ وَجْهَهُ لِلَّهِ وَهُوَ مُحْسِنٌ ( బఖరాహ్: 113) అనగా తమ ఉనికిని మొత్తం అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు అంకితం చేసినవారే ముస్లిములు. విశ్వాసపరంగా, ఆచరణాత్మకంగా అతని ఉద్దేశము అల్లాహ్ తఆలా ప్రీతి, సంతోషమే కావలెను. అతనిచే సత్కర్మలు అతి కష్టము, అయిష్టతో సంభవించకూడదు. వాటిలో ఒక ఆనందము, మధురత్వము కలుగుటకు కృషి చేయవలెను." ఒకవేళ ఏవైన సత్కార్యములు చేయుచున్నచో, అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకున్నచో అది మనపై గల బాధ్యత అనే భారంతో చేయకూడదు. ప్రతి సత్కార్యం చేయునప్పుడు వారికి ఒక అనుభూతి చేకూరవలెను. ఒక సంతృప్తి లభించవలెను. ఆనందంతో చేయవలెను. మరల ఇట్లనిరి: "అవి అన్ని రకాల బాధలను ఆనందమయముగా మార్చవలెను. స్వచ్ఛమైన ముసల్మానుడు అల్లాహ్‌ను తన సృష్టికర్తయని, తన మిత్రుడని, తన ఉపకారియని స్వీకరిస్తూ, అంగీకరిస్తూ ప్రేమించును. ఈ కర్మల ప్రతిఫలము శూన్యమని చెప్పబడినను, స్వర్గం లేదని, నరకం లేదని, ఎలాంటి ఆనందమయమైన జీవితం లభించదని తెల్పినను తమ సత్కర్మలు, దైవ ప్రేమను వీడని వారే నిజమైన ముస్లిములు." అల్లాహ్ తఆలాతో ఇటువంటి నిస్వార్థ ప్రేమను ఏర్పాటు చేయాలని వారు ఆశించిరి. ఏమియును లభించకున్నను, స్వర్గమును ఆశించిగాని, నరకమునకు భయపడి ప్రేమను ఏర్పర్చుకోకుండా, కేవలం అల్లాహ్ తఆలాపై గల విశ్వాసంతో ప్రేమ

ఏర్పడవలెను. " ఎందుకనగా అతని ఆరాధన, అతనితో సంబంధము, అతని విధేయత, వినమ్రతలో ఏమియును ఆశించకుండానే లీనము కావలెను. అల్లాహ్ తఆలాను గుర్తించుట, అతని ప్రేమ, అతని విధేయత కొరకే తన ఉనికి పుట్టించబడెనని, ఇది తప్ప మరో ఉద్దేశము అతనికి లేదని అతను భావించును. అందుకే దైవ ప్రసాదిత శక్తులను ఈ ఉద్దేశములు, లక్ష్యముల కొరకు మాత్రమే వినియోగించినప్పుడు అతనికి తన నిజమైన ప్రియుని ముఖము కనిపించును."

అల్లాహ్ తాలా ప్రేమలో తమ స్థితి ఎలా ఉన్నదో తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి. " నేను తెల్పునదేమనగా, ఒకవేళ అల్లాహ్ తాలాను ప్రేమించినచో చాలా పెద్ద శిక్ష విధించబడునని నాకు నమ్మకం కుదుర్చినప్పటికి ఆ బాధలను, ఆ కష్టాలను ఒక ఉత్సాహంతో, ఒక అభిమనంతో, ప్రేమతో వాటిని భరించుటకు నేను సిద్దాముగానే ఉంటానని నేను ప్రమాణం చేసి చెబుతున్నాను. శిక్షలు, కష్టాల రూపంలో నన్ను బాధించినను లేకా లక్షల సార్లు హతమార్చుటకు సిద్దపడినను నేను ఏనాడు దేవుని పట్ల చూపవలసిన వినయ, విధేయతలో ఒక్క అడుగు కూడ దేవుని ఆదేశానికి వ్యతిరేకముగా వేయలేను...... ' మరల ఇట్లనిరి: " ఒకవేళ కృతజ్ఞతలో ఎన్నో సౌఖ్యాలు, సు:ఖములు లభించునని వాగ్దానములు చేసినను ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు అల్లాహ్ ఆదేశము నుండి ఒక్క అడుగు ముందుకు వేయుటను కూడ తన వినాశనమునకు కారణమగునని భీతిల్లును. కావున స్వచ్ఛమైన ముసల్మానుడు కావడం కోసం ఇలాంటి మనస్థత్వమును అవలంభించవలెను. అల్లాహ్ తాలా పట్ల గల ప్రేమ ఏదో ప్రతిఫలమును అశించి కాకుండా కేవలం స్వాభావికముగా, జీవన భాగమునకు చెందినదై ఉండవలెను. అప్పుడు ఆ ప్రేమ అతని కొరకు ఒక సత్యమైన స్వర్గమును ఏర్పర్చును. అదే అసలైన స్వర్గమనబడును. ఈ మార్గమును అనుసరించనంత వరకు ఏ వ్యక్తి కూడ స్వర్గములోకి ప్రవేశించడు. కావున నాతో అనుబంధమును పెంచుకొని నా వారిగా ప్రకటించుకొను మీరు ఈ మార్గమునే అనసరించుడని తెల్పుచున్నాను. ఎందుకనగా స్వర్గానికి సరైన మార్గము ఇదే. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 181-183, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

అల్లాహ్ తాలా పట్ల ఈ విధమైన ప్రేమాభిమానాలను కల్గి ఉండాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను కోరడమైనది. ఈ విషయమును విశదీకరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి. అల్లాహ్ తాలా ఆదేశాలను పరిపూర్ణ స్థాయిలో ఆచరించడం, అది కూడ అతని ప్రీతిని ఆశించి ఆచరించడం సామాన్యమైన విషయమేమి కాదు. ఇందకోసం పూర్తి స్థాయిలో ప్రయత్నించవలసిన అవసరం ఎంతైన గలదు. అప్పుడే అహ్మదీయులమైన మన ఉద్దేశము కూడ పూర్తి అగును. ఈ క్రమంలోనే వారు (అ) స్వయముగా అల్లాహ్ పట్ల విధేయతను చూపడం సామాన్యమైన విషయమేనా?, సులభమైన విషయమేనా? అని ఒక ప్రశ్నను లేవనెత్తిరి. మరల వారిట్లు తెల్పిరి: " సంపూర్ణ విధేయత పాటించని వారు ఈ సంస్థను అపనిందకు గురి చేయువారగును. ఆదేశము ఒక్కటి కాదు, ఆదేశములు అనేకముగానున్నవి. ఏ విధముగానైతే స్వర్గమునకు అనేక ద్వారములుండునో, ఒకరు ఒక ద్వారము నుండి ప్రవేశించగా మరొకరు మరో ద్వారము నుండి ప్రవేశింతురు. అదే విధముగా నరకమునకు కూడ అనేక ద్వారములు గలవు. ఒక దానిని మీరు మూసి వేసి మరో దానిని మీరు తమపై తెరచుకోకూడదు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 74, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లు తెల్పిరి: " కేవలం పేరు వ్రాయించగానే జమాఅత్‌లో ఎవరు ప్రవేశించరని గుర్తుంచుకొనుము. పరస్పరం అనురాగంను ఏర్పాటు చేసుకోగలరు. ఇతరుల హక్కులను హరించకుము. అల్లాహ్ తఆలా మిమ్ములను కరుణించుటకు అతని మార్గములో పూర్తిగా లీనమగుము. అంతకు మించి మరో మార్గం లేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 75, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

దేవుని అనుగ్రహమును పొందుటకు పరిపూర్ణ స్థాయిలో విధేయతను కనబర్చుతూ, అందుకు అనుగుణముగా నడుచుకోవడం కూడ తప్పనిసరి. మరల వారిట్లు తెల్పిరి. దాని ఉదాహరణ ఏ విధముగా ఉండుననగా కేవలం నాలికతో తీపి, పంచదారా అని అన్నంత మాత్రమున నోరు తీపి కాదు. తీపి తిన్నప్పుడే నోరు తీయబడును. అదే విధముగా అల్లాహ్ తాలా పట్ల గల ప్రేమను కేవలం మాటలతో వ్యక్తపర్చి, ఆచరణాత్మకముగా దూరమున్నచో దానితో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ప్రాపంచిక ప్రాముఖ్యత గల భారంను వదిలివేసి కేవలం ధార్మికతకు ప్రాధాన్యత నిచ్చినప్పుడే ఆచారణాత్మక సాధ్యమగును. ధార్మికతకు అధిక ప్రాధాన్యత నివ్వాలి. మరల వారు ఇలా హెచ్చరించిరి. ఒకవేళ మీలో విశ్వాసం, నమ్మకం లేనిచో మీరు అసత్య వంతులగుదురు. ఇలాంటి స్థితిలో వారు శత్రువుల కన్న ముందే నాశనమైపోవుదురు. అల్లాహ్ తాలా మోసపోడు. అతనిని ఎవరు మోసం చేయలేరు. అందుకోసమే మీరు స్వచ్ఛతను, నిజాయితిని అలవర్చుకొనుము."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 188-190, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ధార్మికతకు ప్రపంచముపై ప్రాధాన్యతనిచ్చు విషయమును మిక్కిలి వివరిస్తూ, దానిని ఏ విధముగా సాధించవచ్చును, అనుచరులు ఏ విధముగా ప్రపంచముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చారు, అందుకు మీరు ఎలా &ప్రయత్నించాలి అనే విషయాలను తెల్పుచూ మరల ఇట్లనిరి: " చూడండి, రెండు రకాల వ్యక్తులు ఉంటారు. ఒకరు ఇస్లాం ధర్మమును స్వీకరించి ప్రాపంచిక కార్యకలాపాలలో మునిగిపోతుంటారు. వారిపై షైతాన్ ఆధిపత్యం వహిస్తుంది. వ్యాపారం చేయకూడదని నేను మీకు తెలపడం లేదు. అనుచరులు వ్యాపారం కూడ చేసేవారు. కాని వారు ధార్మికతకు ప్రాపంచంపై ప్రాధాన్యత నిచ్చేవారు. వారు ఇస్లాంను స్వీకరించినచో ఇస్లాంను గూర్చిన స్వచ్ఛమైన బోధనలను, వారి హృదయాలను పటిష్టపర్చు విశ్వాసంను పొందిరి. అందుకోసమే వారు ఏ కోణంలో కూడ షైతాన్ దాడులకు భయపడలేదు." షైతాన్ వారిపై ఏ విధముగాను దాడులు చేయలేక పోయింది. షైతాన్ వారిపై ఏ విధముగాను ఆధిపత్యమును పొందలేదు. ప్రాపంచిక కార్యక్రమాలు కూడ చేసేవారు. కాని ఎల్లప్పుడు అల్లాహ్‌ను గుర్తుచేసుకునే వారు. "ఏ అంశం కూడ వారిని సత్యాన్ని బహిర్గతపర్చకుండా అడ్డుకోలేదు. ఈ విషయము తెల్పుటలో నా ఉద్దేశమేమనగా కొందరు ప్రపంచానికి బానిసలైపోతారు, ప్రపంచములోనే మునిగిపోతారు. ఒకరకముగా వారు ప్రపంచమును పూజించిన వారగుదురు. ఇలాంటి వారిపై షైతాన్ త్వరగా ఆధిపత్యం వహిస్తుంది. వారిని తమ బానిసలుగా మార్చుకుంటుంది. రెండవ వర్గం వారు కేవలం ధార్మిక అభివృద్ధి కొరకు ఎల్లప్పుడు కలత చెందుతూనే ఉంటారు. వీరిని అల్లాహ్ తాలా సైనికులుగా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

చెప్పుకోవడం జరుగుతుంది. వీరు షైతాన్‌పై దాని సైన్యంపై ఆధిపత్యం పొందుతారు. వ్యాపారం వలన ధనం వృద్ధి చెందుతుంది కావున అల్లాహ్ తాలా కూడ ధర్మమును నేర్చుకోవడం, ధర్మాక అభివృద్ధికి పాటుపడడంను కూడ ఒక వ్యాపారం గానే పేర్కొనడం జరిగింది. అందుకోసమే అల్లాహ్ తాలా అల్ అదుల్లుకుం అలా తిజారతిన్ తున్‌జీకుం మిన్ అజాబిన్ అలీమ్ అని తెలుపడం జరిగింది. ” అనగా మిమ్ము అతి భయంకరమైన శిక్ష నుండి కాపాడు ఒక వ్యాపారంను గూర్చి తెలుపనా?. “అన్నిటికన్న ఉత్తమమైన వ్యాపారం ధార్మిక స్థాపన. అది అతి భయంకరమైన శిక్షల నుండి రక్షిస్తుంది. కావున నేను కూడ అల్లాహ్ తాలా పదాలతోనే మీకు ఈ విధముగా అల్ అదుల్లుకుం అలా తిజారతిన్ తున్‌జీకుం మిన్ అజాబిన్ అలీమ్ అని ఉపదేశిస్తున్నాను. ధార్మిక అభివృద్ధికై పాటుపడు ఉత్సాహం తగ్గినివారిపై నేను నమ్మకంను పెంచుకొన్నాను. ఎవరిలో ఉత్సాహం తగ్గుతుందో వారు షైతాన్‌పై అధికృత సాధించలేరనే భయం గలదు. అందుకోసమే ఎప్పుడు నిర్లక్ష్యం వహించకూడదు. అర్థం కాని ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకోవాలి. తద్వారా విజ్ఞానం పెరుగుతుంది. ప్రశ్నించడం నిషేదం కాదు. తిరస్కరించుటకు ముందుగా కూడ ప్రశ్నించవలెను. ఆచరణాత్మక అభివృద్ధికి కూడ అడిగి తెలుసుకోవలెను. విజ్ఞాన అభివృద్ధికై పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో పఠించవలెను. అర్థం కానిచోట అడిగి తెలుసుకోవలెను. కొన్ని అంతర్యాలు అర్థం కానిచో అడిగి తెలుసుకోవడంతో ప్రయోజనం చేకూరుతుంది. పవిత్ర ఖుర్‌ఆన్ ఒక ఆధ్యాత్మిక సముద్రం. దాని అంచులో అపూరూపమైన, అమూల్యమైన ముత్యాలు, పగడాలు గలవు.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 193-194)

ఒక సందర్భమున దైవభీతి ప్రాముఖ్యతను తమ జమాఅత్‌నకు తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“దైవభీతి మైదానము ఖాళీగా వున్నదని అల్లాహ్ తఆలా నన్ను పంపెను. దైవభీతిని కల్గి ఉండాలి. అంతేగాని ఖడ్గంను ఎత్తకూడదు.” ఖడ్గాన్ని ఎత్తకూడదు, ప్రజల తలలు నరకకూడదు. నేడు కొన్ని సంఘాల వారు, సంస్థల వారు ఇస్లాం నామముపై చేయుచున్న విధముగా కాకుండా, ధర్మమును వ్యాపింపజేయవలెను. ధర్మ ప్రచారము చేయవలెను. అందుకు తగిన శిక్షణలు ఇవ్వాలి. దైవభీతిని మొదట తమలో కలిగించుకొనుము. దైవభీతి వున్నప్పుడే మిగతా పనులన్ని క్రమేణ చక్కదిద్దుకొనును. ఖడ్గమును ఎత్తకూడదు. “ ఇది నిషిద్ధం. మీలో దైవభీతి వున్నచో ప్రపంచమంతా మీకు తోడుండును. కనుక దైవభీతిని ఏర్పరచుకొనుము. మద్యము సేవించేవారు లేదా ఎవరి మతములో మద్యమునకు అధిక ప్రాధాన్యత గలదో వారికి దైవభీతితో ఎలాంటి సంబంధము లేదు. వారు సత్యముతో యుద్ధము చేయుచున్నారు. పాపములకు వ్యతిరేకంగా యుద్ధము చేసేవారు, దైవభీతి, పవిత్రత మైదానములో ప్రగతి చెందె అనుగ్రహము పొందే అదృష్టవంతులను అల్లాహ్ తాలాకు మన జమాఅత్‌కు అందించినచో ఇది గొప్ప సఫలమగును. ” ఖడ్గముతో యుద్ధం చేయకూడదు. ముందుగా దైవభీతిని ఏర్పర్చుకోవడం కోసం తమ మనస్సుతో యుద్ధం చేయాలి. ఆ తరువాతయే మానవుడు ఇతరులకు ప్రచారం చేయగలడు. అలాంటి వారి పట్ల ప్రజలు అసహనాన్ని వ్యక్తపర్చరు. మరల ఇట్లనిరి: “ నేను ప్రపంచములో ఉన్న ధర్మములన్నింటిని ఆధ్యాయనం చేయండి. ముఖ్యఉద్దేశమైన దైవభీతియే కనుమరుగైనది. ప్రాపంచిక కోరికలనే దైవముగా భావిస్తున్నారు. సత్యమైన దేవుడు కనుమరుగైనాడు. నిజమైన దేవున్ని హేళన చేయడం జరుగుతుంది. అందుకే నేడు అతడు స్వయముగా తనను ఆమోదింపజేసుకోవాలని ఆశిస్తున్నాడు. ప్రపంచానికి అతని పట్ల అవగాహన కూడ కలగాలి. ప్రపంచాన్నే దేవునిగా భావించేవారు ఎన్నటికి నమ్మకస్తులు కాలేరు.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 357-378, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున మనలో ప్రతి ఒక్కరు మనము ఎక్కడైన ప్రాపంచిక సాధనలోనే నిమగ్నమై ఉన్నామా? అని తమను పరిశీలించుకోవాలి. ఒకవేళ అల్లాహ్ తాలా హక్కును నెరవేర్చాలని భావించుకున్నచో ధర్మమునకు తప్పకుండా ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ప్రాపంచిక ప్రయోజనాలను వదిలి వేయాలి. అందుకే మనము ధర్మమునకు ప్రాధాన్యత నిస్తున్నామా? లేదా? లేకా ధర్మముపై ప్రాపంచికమునకు ప్రాధాన్యత నిస్తున్నామా?, దైవభీతి మనలో వృద్ధి చెందుచున్నదా? లేకా తగ్గిపోతుందా? అని తమను తాము పరీక్షించుకోవాలి.

తమ ఆధ్యాత్మికతను పెంచుకొనుటకు, దేవునితో అనుబంధమును పటిష్టము చేసుకొనుటకు, తమ ధార్మిక విద్యను అభివృద్ధి చేసుకొనుకు శ్రద్ధను కల్పించుచూ మరోక సందర్భములో వారిట్లు ఉపదేశించిరి:

“ మార్గదర్శకుడు మరియు అతని అనుచరుని అనుబంధమును ఉపాధ్యాయుడు, విద్యార్థుల అనుబంధముతో అర్థం చేసుకోవచ్చును. ఏ విధముగానైతే ఒక విద్యార్థి తన ఉపాధ్యాయునితో ప్రయోజనం పొందునో అదే విధముగా ఒక అనుచరుడు తమ మార్గదర్శకునితో ప్రయోజనం పొందును. ఒకవేళ విద్యార్థి ఉపాధ్యాయునితో అనుబంధమును పెంచుకొని విద్యలో ముందుకు సాగనిచో ఎలాంటి ప్రయోజనంను పొందలేడు. ఈ స్థితియే అనుచరులది. కావున ఈ పరంపరలో తమ అనుబంధమును పెంచుకొనుచూ తమ విజ్ఞానాన్ని పెంచుకోవాలి. సత్యాన్వేషకులు ఒక స్థాయికి చేరుకున్న తరువాత నిలకడగా ఉండరాదు. ఎందుకనగా షైతాన్ మరో మార్గము వైపు దృష్టి మళ్ళించును. నిలచిన నీళ్ళలో నాచు ఏర్పడునట్లుగా ఒకవేళ విశ్వాసి తన అభివృద్ధి కోసం ప్రయత్నించనిచో చేరుకున్న స్థాయి నుండి క్రిందపడే అవకాశాలు ఎక్కువ గలవు. ధర్మమును పొందుటకు కృషి చేయువారే అదృష్టవంతులు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్ప పరిపూర్ణ వ్యక్తి ప్రపంచములో మరొకరు లేరు. అయినను వారికి కూడ رَبِّ زِدۡنِیۡ عِلۡمًا అను దుఆ బోధించబడెను. కనుక వారి తరువాత ఎవరు తన జ్ఞానము, విద్యను మాత్రమే నమ్ముకొని, ఇకపై ప్రగతి అవసరం లేదని భావించి వుండవచ్చును. మానవుడు తన విద్య, జ్ఞానములో పెరిగిన కొద్ది ఇంకా చాలా విషయములు పరిష్కరించ దగ్గవి మిగిలి వున్నవని తెలుసుకొనును. ప్రారంభములో అర్థం కాని కొన్ని విషయాలలో విశ్వాసులు చిన్న పిల్లల వలే ప్రవర్తించి వాటిని అనవసరమైనవిగా భావించును. కాని చివరికి అవే వారికి సత్యతకు నిదర్శనముగా కనిపించును. అందుకోసమే తమ స్థితులను


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَیۡنَا بَعۡضَ الۡاَقَاوِیۡلِ۔ لَاَخَذۡنَا مِنۡہُ بِالۡیَمِیۡنِ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡہُ الۡوَتِیۡنَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

“అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

చక్కదిద్దుకొనుచూ, తమ విజ్ఞానాన్ని పెంచుకుంటూ అన్ని విషయాలను అర్థవంతముగా మాట్లాడుటకు తప్పకుండా ప్రయత్నించాలి. మీరు ఎన్నో దురాచారాలను విడనాడి ఈ పరంపరను ఎంచుకున్నారు. అలాంటప్పుడు దానిని గూర్చి నీవు పూర్తిగా తెలుసుకోకుండా ఉన్నచో దాని నుండి ఎలాంటి ప్రయోజనమును పొందగలవు. చిన్న చిన్న విషయాలపై అనుమానంను కల్గిఉన్నచో
మీలో నమ్మకం, విజ్ఞానపు శక్తులు ఎలా ఉద్భవించును. చివరికి అడుగులు తడబడే అవకాశం గలదు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 193, ఎడిషన్ 1985, ప్రచురన ఇంగ్లాండ్)

అనేకులు వెనుకడుగు వేయుటకు గల కారణం లేదా ఆరోపణలు చేయుటకు గల కారణం మరియు కొందరు అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు గల కారణం వారి బంధువులు అహ్మదీయులు కావడమే, ఇలాంటి వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఒకవేళ వారు విద్యను పెంచుకున్నచోఇలాంటి అనుమానములు, ఆరోపణలు తలెత్తవు. అలాంటివారి పాదాలు తడబడవు. వారిపై షైతాన్ దాడులు చేయదు.


ఇంతకు ముందు పవిత్ర ఖుర్‌ఆన్ గురించి గ్రహించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిరి. అదే విధముగా వారి పుస్తకములను చదివి మన ధార్మిక విద్యను పెంపొందించుకొను వైపు దృష్టి సారించవలెను. ఖిలాఫత్‌తో కూడ సంబంధము నెరపుటకు కృషి చేయవలెను. ఇందుకు అల్లాహ్ అందించిన ఎమ్.టి.ఏ. వరము ద్వారా సంప్రదింపులు కొనసాగించవలెను. వర్తమాన ఖలీఫా కార్యక్రమాలన్నిటితో ప్రయోజనము పొందవలెను. ఈ సాధనముచే మేము మా విశ్వాసము, నమ్మకములో చాలా ప్రయోజనమును పొందినామని అనేకులు నాకు లేఖలు కూడ వ్రాస్తున్నారు. కావున ఈ గొప్ప సాధనముచే ప్రతి అహ్మది లబ్ది పొందవలెను.

పరస్పరం ప్రేమ, అనురాగము, ఒకరు మరొకరి బాధను అర్థము చేసుకొనుటకు, పరస్పరం హక్కులు చెల్లించు వైపు దృష్టి సారించవలెనని సూచించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వాస్తవమేమనగా అంతర్గతంగా జమాఅత్ మొత్తం ఒకే స్థాయి కలిగి వుండదు. విత్తిన గోదుమలన్నియు ఒకే విధముగా మొలకెత్తునా?. అనేక విత్తనాలు వ్యర్థమైపోవును. మరి కొన్నింటిని చిలుకలు తినును. మరి కొన్ని ఏద విత్తనాలు ఏవో కారణాల వలన మొలకెత్తవు. మొత్తానికి వాటిలో నాణ్యమైనవి మాత్రమే వృధా కాకుండా ఉండును. దేవుని కొరకు ఏర్పాటు చేయవలసిన జమాఅత్ కూడ పంటను పోలి ఉంటుంది. అందుకోసమే ఈ విధానము ప్రకారమే దాని అభివృద్ధి సాధ్యపడును." కొందరు ధార్మిక విద్య పట్ల ఎక్కువ అవగాహనను కల్గి ఉంటారు. మరి కొందరు తక్కువ అవగాహనను కల్గి ఉంటారు. కొందరిలో కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. మరి కొందరిలో మరి కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. వారు తమ తమ శక్తులకు అనుగుణముగా సత్కార్యములు చేయుదురు. "కావున బలవంతులు బలహీన సోదరులకు సహాయము అందించవలెను, వారికి శక్తినివ్వవలెను. ఇది ఎంతటి అయిష్టత గల విషయము. ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు వారిలో ఒకరికి ఈదడం వచ్చును. మరొకరికి ఈదడం రాదు. అలాంటి సమయలో మొదటి వాడు రెండవ వాడిని మునిగిపోవుచుండగా కాపాడవలెనా? కాపాడకూడదా?. అతడు మునిగి పోకుండా కాపాడడం అతని బాధ్యత. అందుకే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలిపెను. وَتَعَاوَنُوا عَلَى الْبِرِّ وَالتَّقْوٰى " అనగా పుణ్యము, దైవభీతిలో పరస్పరం సహకరించుకోగలరు. " బలహీనుల భారం తీర్చవలెను. ఆచరణ, విశ్వాస, ఆర్థిక బలహీనతలలో పాలుపంచుకోగలరు. శారీరక జబ్బులకు చికిత్స చేయించగలరు. శక్తిమంతులు బలహీనులకు సహకరించనంత వరకు ఏ సమాజము ఒక సమాజముగా నిలువదు. కనుక ఇతరుల తప్పులను ఎత్తిచూపకూడదు. క్రొత్త ముస్లిముల లోపములను చూచి చిరాకుపడకూడదని అనుచరులకు సూచించబడెను. ఎందుకనగా గతములో మీరు కూడ ఇలాగే బలహీనులుగా వుండిరి. అదే విధముగా పెద్దలు చిన్నలకు సేవ చేయవలెను. ప్రేమాభిమానాలతో వ్యవహరించాలి. ఒకరు మరొకరికి నష్టము కలిగించుచు, నలుగురు కూర్చొని ఒక బీద సోదరునిపై చాడీలు చెప్పుకుంటు, లోపాలను ఎత్తిచూపుతూ, బలహీనులను, పేదవారిని చులకనగా చూస్తు, ద్వేషించుచున్నచో అట్టిసమాజం జమాఅత్ అనబడదు. ఇలా ఎన్నడు చేయకూడదు. సమాజంలో ఐకమత్యం ఉన్నచో బలం చేకూరును. ఐక్యత కలుగును. ఫలితముగా ప్రేమానురాగములు పుట్టును, శుభములు కూడ కలుగును. చిన్న చిన్న విషయాలను పత్రికలలో పెద్ద పెద్ద విషయాలుగా చూపించడం జరుగుతుంది. ఇట్టి చర్యలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తారు. కాని ఒకవేళ అంతర్గత విబేదాలు, మనస్పర్ధలు లేనిచో ఇలాంటి వార్తలను ప్రచురించడానికి, ప్రచురించి ప్రజలను తప్పుద్రోవ పట్టించడానికి వారికి ధైర్యం ఎక్కడి నుండి వస్తుంది. ఉత్తమ లక్షణాల శక్తులను విస్తృతపర్చాలి. ఇది కేవలం ప్రేమానురాగాలను, దయాదాక్షణ్యాలను విస్తరింపజేసనప్పుడు, అన్ని అలవాట్లను సానుభూతి, కరుణా కటాక్షాలతో మన్నించినప్పుడు సాధ్యమవుతుంది." ఒకరి తప్పును చూసి మన్నించుటను అలవాటు చేసుకోవాలి గాని వారి తప్పులను ఇతరులకు తెలుపకూడదు. వారి బలహీనతలను ఇతరులకు చెప్పకూడదు. నేడొక విచిత్ర స్థితి ఎదురైనది. భార్యభర్తలు కూడ ఒకరి లోపాలను మరొకరు బహిర్గతం చేసుకోవడం ప్రారంభించారు. అంతేగాకా రికార్డింగ్ చేయడం కూడ ప్రారంభించారు. ఏది ఏమైనప్పటికి చిన్న చిన్న విషయాలకే మనసు గాయపరిచే, దుఃఖము కలిగే విధముగా వివాదములకు దిగకూడదు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 347-348)

మరల సోదరభావంను, సానుభూతిని పెంపొందించుకోవాలని ఉపదేశిస్తూ వారు (అ) ఇట్లనిరి: " పరస్పరం స్వచ్ఛమైన సానుభూతిని చూపనంత వరకు మన జమాఅత్ విరజిల్లదు." ఒకవేళ జమాఅత్ అభివృద్ధి చెందాలి, వ్యాపించాలి అని ఆశించినచో పరస్పరం సానుభూతిని కల్గి ఉండాలి. " ప్రేమతత్వం గల వారు బలహీనులను ప్రేమించవలెను. కొందరు కొందరి తప్పులను చూసి వారితో చక్కగా వ్యవహరించకుండా ద్వేషిచడం, హేళన చేయడంను నేను చూస్తున్నాను. వాస్తవానికి అలాంటి వారి కోసం దుఆలు చేయాలి. వారితో ప్రేమగా వ్యవహరిస్తూ, మృదుత్వంతో మెలగాలి. సత్ప్రవర్తన చూపాలి. కాని అందుకు భిన్నముగా అసూయించుకోవడం జరుగుతుంది. ఒకవేళ క్షమించనిచో, సానుభూతి చూపనిచో చెడుతూ చెడుతూ పరిస్థితి దీనముగా మారుతుంది. అల్లాహ్ తాలా ఇలాంటి వాటిని ఇష్టపడదు. ఒకరి





మరొకరి తప్పులను క్షమించినప్పుడు, ఇతరుల లోపాలను కప్పిపుచ్చినప్పుడే జమాఅత్ ఏర్పడుతుంది. ఈ స్థితి ఏర్పడినప్పుడు మాత్రమే అందరు ఒక్కతాటిపై నిలిచి ఒకే ఆత్మవలే మారి తోబుట్టువుల కన్న ఎక్కువ ప్రేమానురాగాలతో కలసి ఉండడం జరుగుతుంది. ఒక వ్యక్తికి ఒక కుమారుడు ఉన్నచో అతడు ఏదైన తప్పు చేసినచో దానిని కప్పిపుచ్చాలని ప్రయత్నిస్తాడు. అతనికి వేరుగా, ఒంటరిగా నచ్చజెప్పడం జరుగుతుంది. ....... అంతేగాని అతని తప్పు అందరికి తెలియాలని ఎన్నడు కోరుకోడు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఒకరిని సోదరుడిగా అనుగ్రహించినప్పుడు అట్టి సోదరుని హక్కులు ఈ విధముగానే చెల్లించబడునా?." ఇక్కడ సోదరులు అనగా సమీప బంధువులని అర్థం. " ప్రాపంచిక సోదరులు తమ సోదరత్వంను వీడరు. నేను మిర్జా నిజామొద్దిన్‌ను చూస్తున్నాను. " వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బంధువులు. మిర్జా నిజామొద్దిన్ మొ॥ వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వ్యతిరేకించేవారు. ధార్మికత నుండి దూరం వెళ్ళినవారు. "వారు పరస్పరం కలహాలతో జీవిస్తుంటారు, కాని ఏదేని సమస్య ఎదురైనచో ముగ్గురు కలసి ఏకమైపోతారు. వారి కుంచితభావం కూడ దూరమైపోతుంది. కొన్ని సందర్భాలలో మానవుడు జంతువులతో, కోతులతో లేదా కుక్కలతో కూడ కొన్ని విషయాలను నేర్చుకుంటాడు. ఈ విధానం ఎంతో శుభప్రదమైనది. విభేదాలను అరికట్టునది. అందుకే అల్లాహ్ తాలా అనుచర వర్గానికి కూడ ఇలాంటి సోదరభావపు దృక్పథంను అనుగ్రహించడం జరిగింది. ఒకవేళ వారు బంగారు కొండలను కూడ పంచిపెట్టినా కూడ వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా లభించిన సోదరత్వం ఎన్నటికి లభించకపోయేది. ఈ విధానం ప్రకారమే అల్లాహ్ తాలా ఈ పరంపరను ఏర్పాటు చేసి అట్టి సోదరత్వంను ఏర్పర్చినాడు." మరల ఇట్లనిరి: " అల్లాహ్ తాలాపై నాకు చాలా నమ్మకం ఉన్నది. అతడు వాగ్దానం కూడ చేశాడు. **జా ఇలు ల్లజీన త్తబవూక ఫౌకల్లజీన కఫరు ఇలా యౌమిల్ ఖియామతి** (ఆలే ఇమ్రాన్: 56) " అనగా నిన్ను అనుసరించే వారందరిని నిన్ను తిరస్కరించే వారందరిపై ప్రళయకాలం వరకు విజయమును ప్రసాదించెదను. ప్రాధాన్యతనిచ్చెదను. మరల ఇట్లనిరి: " అతడు ఒక జమాఅత్‌ను ఏర్పాటు చేయునని నేను ఖచ్చితముగా చెప్పగలను. ప్రళయకాలం వరకు అది అవిశ్వాసులపై విజయమును కల్గి ఉంటుంది. కాని ఇది పరీక్షల సమయం, ప్రతికూల సమయం. " నేడు ప్రతికూల వాతవరణం ఉన్నందున ప్రత్యేకించి పాకిస్తాన్ అహ్మదీయులు ఈ విషయమును దృష్టి యందుంచుకోవాలి. ప్రభుత్వం, చట్ట సంస్థలు మరియు నిర్వాహాన వ్యవస్థలు గతంలో కన్న ఎక్కువగా వ్యతిరేకిస్తున్నాయి. కావున ఈ రోజులలో మీరు మీ పరిస్థితులను చక్కదిద్దుకోవాలి. "బలహీన స్థితులలో తమను తాము సంస్కరించుకొనుటకు, తమ పరిస్థితులను చక్కదిద్దుకొనుటకు ఒక అవకాశం లభించును. ఒకరిని మరొకరు దూషించుకోవడం, మనస్సులను గాయపర్చడం, కఠినత్వంను ప్రదర్శించి ఇతరులకు బాధ కల్గించడం, బలహీనులను, పేదవారిని అవమానించడం చాలా పెద్ద పాపం. ఇకపై మీలో ఒక నూతన సోదరత్వం, సోదరభావం ఏర్పడాలి. గత నడవడికను పూర్తిగా వీడుము. అల్లాహ్ తాలా ఒక నూతన జమాఅత్‌ను ఏర్పాటు చేసినాడు. అందులో ధనవంతులు, పేదవారు వృద్ధులు, యువకులు, బాలలు, ముసలివారు అందరు పాల్గొందురు. కావున పేదవారు తమ ధనిక సోదరులను గౌరవించవలెను. ధనికులు తమ పేద సోదరులకు సహాయ సహకారము లందించవలెను. వారిని బిచ్చవాళ్ళుగా భావించకూడదు, హేళన చేయకూడదు. తండ్రులు వేరైనా వారు మాత్రం సోదరులే. కాని మీ అందరి ఆధ్యాత్మిక తండ్రి మాత్రం చివరికి ఒక్కరే. మీరందరు ఒకే చెట్టు కొమ్మలు."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 348-349, ఎడిషన్ 1985)

వారు (అ) మన సంస్కరణ కోసం తమ రచన అయినా కిస్తిహ్‌యే నూహ్‌ను పదే పదే పఠించమని సూచించిరి. ఈ విషయమును గూర్చి తెల్పుచూ వారిట్లనిరి: " మీరు కేవలం నామ మాత్రపు బైఅత్‌పైనే ఆధారపడి ఉండకుము అని నేను మీకు పదే పదే తెలుపడం జరిగింది. దాని వాస్తవికత తెలియనంత వరకు మీకు విముక్తి లభించదు. పొట్టుతో సంతృప్తి చెందువారు బీజమును పొందలేరు. ఒకవేళ శిష్యుడు ఆచరించకపోయినచో గురువు యొక్క మహాత్యం ఏం ప్రయోజనం చేకూరును. వైద్యుడు చిట్కా ఇచ్చినచో దానిని వాడకుండా గూటిలో పెట్టినచో ప్రయోజనం ఎలా చేకూరును." ఏ విధముగానైతే వైద్యుని చిట్కా ఉపయోగించనిచో స్వస్థత చేకూరదో అదే విధముగా ఆధ్యాత్మిక రోగుల పరిస్థితి ఉండును. ఒకవేళ వారు ఉపదేశములను ఆలకించిన వాటిని ఆచరించనిచో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. " ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఎందుకనగా చిట్టిలో వ్రాసిన మందులను వాడినప్పుడే స్వస్థత లభించును. కాని అతడు దానిని ఆచరించలేదు. " మరల ఇట్లనిరి: " కిస్తిహ్‌యే నూహ్‌ను పదే పదే పఠించగలరు. అందుకు అనుగుణముగా నడుచుకొనుము. ఖద్ అఫలహా మన్ జక్కాహా (అషంశ్: 10)" అనగా తమ మనస్సును పరిశుద్ధము చేసుకున్నవారు నిశ్చయముగా విజయమును సాధించిరి, సఫలీకృతులైనారు. మరల ఇట్లనిరి: " వేల మంది దొంగలు, వ్యభిచారులు, తిరుగుబోతులు, త్రాగుబోతులు, దుష్టులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజికులుగా చెప్పుకొంటున్నారు. వాస్తవానికి వారు వారి (స) సమాజికులేనా?. ఎన్నడు కాదు. వారి (స) బోధనలు అనుసరించే వారే అసలైన సమాజికులు, వారి శిష్యులు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 232-233, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల కిస్తియేనూహ్ ను పఠించమని జమాఅత్ సభ్యులకు పదే పదే శ్రద్ధ కల్పించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " కిస్తియే నూహ్ లో నేను నా బోధనలను వ్రాసాను. ప్రతి ఒక్క వ్యక్తి ఆ బోధనలను గూర్చి తెలుసుకోవాలి. ప్రతి ఒక్క నగర, పట్టణ జమాఅత్‌లు సమావేశాలు నిర్వహించి వాటిని వివరించాలి. ఒక అర్హుడైన, సమయం కల్గిన వ్యక్తిని ఆయా సమావేశాలకు పంపించి, వాటిని వినిపించాలి. ఒకవేళ వాటిని కేవలం పంచిపెట్టడమే చేసినచో 50వేల పుస్తకాలైనను అవి సరిపోవు. అందుకు అనుగుణముగా వాటిని ప్రచురించవలసి ఉన్నది. ఫలితముగా మేము కోరుకున్నటు వంటి ఐక్యత వారిలో కలుగును."

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 408, ఎడిషన్ 1985)

కావున సాధ్యమైనంత వరకు ఈ పుస్తకమును చదివి వినిపించే ప్రయత్నం చేయాలి. అదే విధముగా ఎం.టి.ఏ ద్వారా కూడ వినిపించే ప్రయత్నం చేయాలి. ప్రతి ఒక్కరు ఈ బోధనలను తమ జీవితభాగములుగా చేసుకోవలెను. స్వయముగా చదివి, అందుకు అనుగుణముగా ఆచరించుటకు ప్రయత్నించవలెను.

చెడుల నుండి దూరముండుటకు ప్రయత్నించాలని, స్వచ్ఛమైన అహ్మదీయత్ యొక్క చిహ్నమును గూర్చి తమ జమాఅత్ సభ్యులకు తెల్పుచూ మరల వారిట్లనిరి: " దుఆలు, ప్రాయశ్చిత్తములు, ఆరాధనలు, స్మరణలు, ఆత్మను పరిశుభ్రము పరిశుద్ధము చేసుకొను ప్రయత్నంలు చేయగలరు. అదే విధముగా దైవ వాగ్దానము ప్రకారం తమను తాము దైవానుగ్రహములను, దైవాంక్షలను పొందుటకు అర్హులను చేసుకొనుము. అల్లాహ్ తాలా నాతో గొప్పగొప్ప వాగ్దానాలు, భవిష్యవాణులు చేసినాడు, అవి పూర్తి కాబడుననే నమ్మకం నాకు పూర్తిగా ఉన్నది. కాని వీటి వలన మీరు గర్వితులు కాకూడదు. అన్ని రకాల ఈర్ష్య, అసూయలను, కోప, తాపాలను, గర్వములను, పొగరులను అంతర్గత, బహిర్గత ద్వేషాలను దూరం చేసుకోవాలి. నిర్లక్ష్యము, అలసత్వమును వీడుము. దైవనిష్టాపరులే చివరికి సఫలీకృతు లగుదురు. ఈ విషయమునే అల్లాహ్ తాలా " వల్ ఆఖిబతు లిల్ ముత్తఖీన్ " అందుకే దైవనిష్టాపరులుగా కావలెను." (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 283)

**(11వ పేజిలో చదువుము. )**

**(2వ పేజి తరువాత చదువుము. )**

ఓ ప్రజలారా! మీరు దైవభీతి పొందుటకు మిమ్ములను, మీ కంటే పూర్వము యున్న వారిని పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము పట్ల ఒక చోట ఇట్లనిరి. ఓ ప్రజలారా! మిమ్ములను పుట్టించిన వానిని మీరు ఆరాధింపుము. (హఖీఖతుల్ వహీ : రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 340)

మరల ఇలా తెల్పిరి: మిమ్ములను పుట్టించినవాడే ఆరాధనకు అర్హుడు. అనగా సజీవముగా నుండువాడు అతడే, అతనినే ఆరాధించుము. అల్లాహ్ తాలాతో ప్రత్యేక సంబంధము కలిగి యుండుట, (8వ పేజిలో చదువుము) *(2 వ పేజి తరువాత భాగం)* ఇతర వస్తువులను అతనికి ఎదురుగా శూన్యముగా భావించుటయే విశ్వాసము.

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 331, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

విద్యా, విశ్వాసపరమైన ఆలోచనలు వచ్చినచో మనలను పుట్టించినవాడే అల్లాహ్ అని మనకు తెలుసు. అల్లాహ్‌యే సదా యుండువాడు, జీవించు దేవుడు. దుఆలను వినును, అందుకే అతనినే ప్రేమించవలెను.అయినను అల్లాహ్ తాలాతో ఏర్పరచుకోవలసినంత అనుబంధమును మనలోని అధికులు ఏర్పరచుకోరు. ఇతర ప్రతి సంబంధమును ఆ సంబంధము శూన్యముగా చేయవలెను. రమజాన్‌లో ఒక వాతావరణ ప్రభావములో ఇటువైపు అడుగులు పడడం మొదలగును. కాని రమజాన్ తర్వాత అధికులతో జరుగునదేమనగా ఈ అడుగులు క్రమేణ పూర్తిగా నిలిచిపోవును. కావున అల్లాహ్ తాలా తప్ప ప్రతి ఒక్కటి శూన్యమని ఆచరణాత్మకంగా నిరూపించుటకు మనమందరం ప్రయత్నించవలెను, ఈ విషయం అర్థం చేసుకొనుటకు మన హృదయాలలో దైవభీతి తప్పక కల్పించుకొనవలెయును. మీ హృదయాలలో దైవభీతి కల్గుటకు అల్లాహ్‌నే ఆరాధించుము అని అల్లాహ్ తాలా పై సూక్తిలో తెల్పడం జరిగినది. ఆరాధనల ముఖ్యోద్దేశము కేవలం అల్లాహ్‌ను గుర్తించడమే కాదు, తద్వారా దైవభీతిని కల్పించుకొని తమ ఆధ్యాత్మిక ఉన్నతస్థాయిలను కూడ పొందవలెయును. అల్లాహ్ తాలా గుణాల ఆవశ్యకతను కూడ పొందవలెయును. గుణాల ఆవశ్యకతను తెలుసుకొన్నప్పుడే అల్లాహ్ ముందు అన్ని వస్తువులు శూన్యమవుతాయి లేదా శూన్యమవగలవు. ఉదా॥ అల్లాహ్ తాలా ఇచట మీ పోషకున్ని ఆరాధించుము అని ఆదేశించినాడు. పోషకుడు అనేది అల్లాహ్ యొక్క సంరక్షించు, జనింపజేయు లక్షణము. మరల నెమ్మది నెమ్మదిగా పెరుగుదలను ఇస్తుంది, దానిని వృద్ధి చేస్తుంది. కావున ఇచట అల్లాహ్ తాలా మీ పోషకున్ని ఆరాధించుము అని ఆదేశించుటలో మీ భవిష్యపు వృద్ధులన్ని మీ పోషకునితోనే అనుసంధానం చేయబడినవని, అతనితోనే ముడిబడి యున్నవని తెల్పబడమైనది. కావున ఎప్పుడైతే నీవు ప్రత్యేకమైన శ్రద్ధతో అతనిని ఆరాధించెదవో అప్పుడు పోషక లక్షణాల సాధారణ అనుగ్రహం వలన ప్రాపంచిక, ప్రకృతి సిద్ధమైన లాభాలతో పాటు మీ ఆధ్యాత్మిక శక్తులలో కూడ వృద్ధి మరియు పోషణ కూడ జరుగును. కావున ఎప్పటి వరకైతే మన ఆధ్యాత్మిక స్థితులు అభివృద్ధి చెందవో, లేదా చెందకుండ ఉండునో అప్పటి వరకు మన ఆరాధనల హక్కులను నెరవేర్చడం లేదనే సందేశము మనకు ఇందులో గలదు. ఫలితముగా మనము మన పోషకుని ఆధ్యాత్మిక పోషణనల ప్రయోజనంల నుండి ప్రయోజనం పొందజాలము. మనము మన పోషకుని భావము తెలుసుకొని అతని లక్షణముతో ఆధ్యాత్మికముగా ప్రయోజనము పొందినప్పుడే దైవభీతిలో వృద్ధి చెందగలము. దైవభీతిలో వృద్ధి చెందినప్పుడే మన ఆరాధనలు రమజాన్ వరకు మాత్రమే పరిమితమై యుండక సంవత్సరం పొడుగునా, జీవితాంతం కొనసాగును. ఈ ఆలోచనతో మనము మన ఆరాధనల వైపు దృష్టి సారించవలసిన అవసరమున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. అసలు విషయమేమనగా మానవున్ని పుట్టించు ముఖ్య ఉద్దేశము, కారణము ఇదే. మరో చోట **వమా ఖలక్తుల్ జిన్న వల్ ఇన్స ఇల్లా లియాబుదూన్** అనెను. (అజ్జారియాత్:57) అనగా ఒక వ్యవసాయదారుడు భూమిని శుభ్రముగా చేసినట్లు మానవుడు అలసత్వము, తొంటరితనమును దూరము చేసినప్పుడు దానిని ఆరాధన అని అనవచ్చును.

(మల్ఫూజాత్ సంపుటి2, పుట 64-65, ఎడిషన్ 1985, లండన్)

మరల ఇలా తెల్పిరి: మిమ్ము పుట్టించుటలో అల్లాహ్ తాలా యొక్క ఉద్దేశమేమనగా మీరు కేవలం అతనినే ఆరాధించండి, మరియు అతని వారులు గమ్ము. ప్రపంచము మీ లక్ష్యము కాకూడదను విషయమును అర్థము చేసుకోవలసిన అవసరం మీకు ఎంతైనా గలదు. మరల ఇలా తెల్పిరి: నేను పదే పదే ఈ విషయమును ఎందుకు తెల్పుచున్నాను అనగా నాదృష్టిలో ఉన్న విషయం కేవలం ఇదియే, దీని కొరకే మానవుడు పుట్టించబడినాడు, మరియు దీనిని నుండే అతడు దూరంగా ఉన్నాడు.

(మల్ఫూజాత్,సంపుటి1,పుట 183-184)

ఇటు వైపు చాలా శ్రద్ధ చూపించవలసి ఉన్నది

నాకు ఎప్పుడైన ఎవరైన పదవిదారులు, కార్యనిర్వహకుల గూర్చి వారు నమాజ్‌లు చదవడం లేదని , మస్జిద్‌కు రావడం లేదని, మరి కొందరు గృహాలలో కూడ నమాజ్‌లు సల్పడం లేదని వారి భార్యలే నాకు సమాచారం అందించినప్పుడు నా మనసుకు చాలా బాధ కల్గుతుంది. కావున మనకు మన ఆరాధానల వైపు శ్రద్ధ చూపించవలసిన అవసరం గలదు. అలా కానిచో మనలో విశ్వాసం జనించదు. విశ్వాసం లేనిచో మనము అల్లాహ్ హక్కులను, అతని జీవరాశుల హక్కులను నెరవేర్చలేము. పైగా మనము జమాఅత్‌కు కూడ ఏవిధముగా ప్రయోజనం చేకూర్చలేము. మన వృత్తిలో కూడ ఎలాంటి శుభములు కల్గవు. కావున అల్లాహ్ తాలా శుభములను పొందుటకు, ఆధ్యాత్మిక ప్రగతిని సాధించుటకు అనుక్షణం జాగరూకులుగా యుండుచు మన ఆరాధనలను పర్యవేక్షించుచు, రక్షించుకోవలసిన అవసరముంది.

అల్లాహ్ తాలా మరో ఆదేశము మన కొరకు ఇట్లు గలదు. ***యా అయ్యుహల్లజీన ఆమనూ లా తఖూనుల్లాహె వర్రసూల వతఖూనూ అమానాతికుమ్ వ అన్‌తుమ్ తాలమూన్*** అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ తాలా, అతని ప్రవక్త పట్ల అన్యాయముగా వ్యవహరించకుము. లేనిచో మీరు మీ పట్ల కూడ అన్యాయముగా వ్యవహరించువారగుదురు.

ఇది అతి శ్రద్ధ వహించదగిన, ముఖ్యమైన ఆదేశము. అన్యాము కేవలము పెద్ద పెద్ద విషయములు లేదా కార్యములలోనే కాదు, చిన్న చిన్న విషయములు, కార్యముల నుండి పెద్ద పెద్ద విషయములు, కార్యముల వరకుండును.

ఒక పవిత్ర జమాఅత్ స్థాపించుటకు వచ్చిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ బైఅత్ నిబంధనలలోని రెండవ నిబంధనలో ప్రత్యేకముగా అన్యాయము చేయకూడదని, దానితో దూరముండవలెనని మనతో ప్రతిజ్ఞ చేయించిరి.

(సేకరణ: ఇజాలె అవ్‌హాం, రుహాని ఖజాయిన్ సంపుటి3, పుట563-564)

ప్రతి దుష్కార్యము, అది చిన్నదైనను లేదా పెద్దదైనను దుష్కార్యమే. కాని కొన్ని దుష్కార్యములు ఎలా నుండుననగా అవి ఇతర దుష్కార్యములను కూడ పుట్టించును. ఇటువంటి దుష్కార్యములలో ఒక దుష్కార్యము అన్యాయము. అన్యాయము చేయు అలవాటు అనంతరం న్యాసములలో, కర్తవ్యములను నిర్వర్తించుటలో కూడ అన్యాయము చేయించును. కనుక అన్యాయము చేయువాడు అల్లాహ్ తాలా హక్కులు చెల్లించలేడు, ప్రజల హక్కులు కూడ చెల్లించలేడని అల్లాహ్ తాలా తెలిపెను. ఒక అన్యాయుడు నేను నమాజ్‌లు సల్పుతున్నాను, ఆరాధనలు చేయుచున్నానని లక్షల సార్లు చెప్పుకుంటు తిరిగినను ఒక వ్యక్తి అన్యాయము చేసుకుంటు విశ్వాసంను కల్గియుండడం మరియు హక్కులను నెరవేర్చడం అనునది ఏమాత్రం సాధ్యం కానిది. ఎందుకనగా నేను పైన పేర్కొనట్లుగా ఆరాధనల లక్ష్యము విశ్వాసంను పుట్టించుకోవడం, విశ్వాసం యొక్క అర్థం అల్లాహ్ తాలా ప్రేమ, కోపము వలన అల్లాహ్ తాలా మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చడం, హక్కులను నెరవేర్చుటలో అన్యాయము జరిగినచో అది విశ్వాసం నుండి దూరం చేయును. ఫలితముగా ఇటువంటి వ్యక్తి దుఆలను కూడ అల్లాహ్ తాలా ఆమోదించడు. అన్యాయుడు ఒక ఆరాధకుడు అగుటను ఒక వైపుంచితే కనీసం ఒక విశ్వాసి కూడ కాజాలడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇలా తెల్పిరి: ఏ వ్యక్తి హృదయంలో కూడ విశ్వాసం, మార్గభ్రష్టు తనం, నిజాయితి, మోసం కలసి ఉండవు. అదే విధముగా ఒక న్యాయస్థుడు మరియు అన్యాయస్థుడు ఒకే చోట ఉండలేరు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి3, పుట 320, ఉల్లేఖులు హజీహురైరతా హదీస్ నం8577, ప్రచురణ బేయిరూత్ 1998)

కావున విశ్వాసానికి చిహ్నము నిజాయితి మరియు న్యాయమును చెల్లించుట. అందుకొరకే మరో చోట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి: విశ్వాసిలో అసత్యం,అన్యాయం కాకుండ మరే చెడు అలవాట్లయిన ఉండవచ్చును కాని ఆ విశ్వాసిలో ఈ రెండు చెడులు మాత్రం ఉండవు. అసత్యం పలుకువాడు, అన్యాయము చేయువాడు ఏనాడు విశ్వాసి కాజాలడు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి7, పుట 397, ఉల్లేఖులు అబూ అమామతుల్ బాహలి, హదీస్ నం22523, ప్రచురణ బేయిరూత్ 1998)

*(మిగతా భాగం రాబోవు సంచికలో)*

**(12వ పేజి తరువాత చదువుము. )**

పాగా వేసియున్నది. దురాచారములు, దుష్ట సాంప్రదాయముల ద్వారా మనలను తుచ్ఛ కోరికలకు ప్రేరేపించును. ప్రాపంచిక కోరికలతో మన దృష్టి మరల్చుటకు ప్రయత్నించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "కావున మీరు జాగ్రత్తగా యుండగలరు. మీరు అల్లాహ్ బోధన, ఖుర్ఆన్ మార్గదర్శనమునకు విరుద్ధముగా ఒక్క అడుగు కూడ ముందుకు వేయకుము" (కష్తి నూహ్ రూహాని ఖజాయిన్ సంపుటి 19 పుట 27)

నేటి ఈ ఆధునిక యుగంలో టెలివిజన్, ఇంటర్నెట్, టెలిఫోన్ వలన ప్రపంచము ఒక గ్లోబల్ విలేజ్‌గా మారినది. ఈ సంప్రదింపులు మానవులను పరస్పరం దగ్గరికి చేయుచున్నవి. దానితో పాటు ప్రతి దేశము, మతములో అన్యారాధన ఆచారములు వేగంగా ప్రపంచములోని ప్రతి కోణములో వ్యాపించుచున్నవి. తూర్పు ప్రపంచములో హెూలీ, బసంత్, పశ్చిమ ప్రపంచములో ఏప్రిల్ ఫూల్, న్యూ ఇయర్స్ ఇవ్, వాలంటైన్స్ డే వంటి ఆచారములు బాహ్య రూపంలో చాలా అమాయకమైనవిగా కనిపించుచున్నవి. ఈ పండుగలలో మనము కూడ తాత్కాలిక ఆనందము కొరకు పాల్గొంటాము. కాని ధర్మబద్ధముగా ఆలోచించినచో ఈ విషయములన్నియు ఇస్లాం, దైవ ఏకత్వమునకు విరుద్ధమని తెలియును. ఒక దురాచారము వలన అన్యారాధనకు అనుమతినిచ్చును, అసభ్యమునకు దారి తీయును. దయామయుని దాసులు నిజమైన ప్రయత్నముతో ఇటువంటి మలినలముల నుండి తమ స్వభావమును పవిత్రముగా యుంచుకొందురు. "**వ ఇజా మర్రూ బిల్లఘ్వి కిరామా**" (అల్ ఫుర్ఖాన్:73) అనగా వారు పనికిమాలిన విషయముల నుండి హుందాగా ముందుకు వెళ్లిపోతారు. స్త్రీలమైన మనలను ఉద్దేశించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నేను చూచుచున్న విధముగా మన గృహములలో వివిధ రకాల దురాచారములు గలవు. విశ్వాసము పారదోలే అనవసర అలవాట్లు ఏర్పడుచున్నవి. అవి మెడకు చుట్టుకుంటున్నవి. పుణ్య, ధార్మిక పనులతో ప్రేమించవలసినంతగా వీరు దురాచారములు, శాసనమునకు విరుద్ధమైన పనులను ప్రేమించుచున్నారు. అన్ని రకాలుగా నచ్చచెప్పినను వీరు అర్థము చేసుకోరు. అన్ని రకాలుగా భయపెట్టించబడినను వారు భయపడరు."

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1 పుట 84)

ఎంత భయపడవలసిన స్థానము, క్షమాపణ కోరుకోవలసిన అవసరము. జాగ్రత్త మనము ఈ ఆకాశ పిలుపును చెవులు నిక్కబొడుసుకొని విను తమ కోరికలు, మనోభావాల మెడలను విరిచిపెట్టిరి. అతి దాగియున్న అన్యారాధన, వృథా ఆటల పాటల నుండి నిజముగానే ద్వేషము కలిగించుకోవలెను. ఖుర్ఆన్, సున్నత్‌ను హృదయపూర్వకముగా ప్రేమించవలెను. అల్లాహ్ తఆలా ఆదేశములు, ప్రపంచ ఆచారములను ఎదురించి ప్రపంచము నుండి పూర్తిగా ద్వేషము కలిగించుకొని అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే ఈ దురాచారముల నుండి తమను తాము స్వతంత్రము పొందండి.

సోదరీమణులారా! ఇదేదో సులభమైన విషయము కాదు. కాని తరువాతి కాలము నాటి జమాఅత్ ఆరంభీకులతో కలుపబడెను. కనుక ఆ జమాఅత్ కూడ ఏదో సాధారణమైనది కాదు. అల్లాహ్ తఆలా కృపానుసారము మన గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "నన్ను పొందిన వారు అనుచరులలో కలిసిపోవుదురు" మనము మన స్థాయిని అర్థము చేసుకొంటూ తమ విశ్వాసములను ఈ ప్రామాణికము వరకు చేర్చుకోవలెను. ఎలాంటి సంకోచము ప్రపంచమును ఆచరించేటట్లు మనలను ఇబ్బంది పెట్టకూడదు. మనము ఎలాంటి సమాజ ఒత్తిడికి లోనై అన్యారాధనతో కూడిన దరుచారాములను పాటించువారము కాకూడదు. దైవేతరుల భయము మనలను దురాచారములకు ఆకర్షితులుగా చేయకూడదు. మనము దైవేతరుల నుండి స్వతంత్రము పొందినచో విశ్వాసములోని ఈ స్థాయికి చేరవచ్చును. దీని గురించి స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "అన్ని రకాల దురాచారము, నేరము, పాపములు, మానసిక కోరికల నుండి అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే దూరమైన వ్యక్తి మోక్షము పొందును".

(అహ్మది ఖైర్ అహ్మదీ మె ఫర్క్ రూహాని ఖజాయిన్ సంపుటి 20 పుట 485)

మరల ఇట్లనిరి. ".....నేను విశ్వసించినానని అంగీకరించిన వ్యక్తి మరే విషయమునకు అతడు భయపడును. అతని హృదయములో మరే విషయము మిగులును. అవిశ్వాసుల దురాచారములు, అలవాట్లా? ఇప్పుడతడు అల్లాహ్‌తో భయడపవలెను, ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 246,247 ముద్రణ 2003)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబె ఇట్లనిరి.

"మేము పాత కాలము వారమని ధైర్యముగా చెప్పండి. అవును మేము ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం కాలము నాటి వారము. పిచ్చివారైనారని వారన్నచో ఇట్లనుము. అవును మేము పిచ్చివారమే. మతిపోయిన వారమే. కాని ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పిచ్చివారము. మా పిచ్చితనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ, అనురాగపు పిచ్చితనము. మీ తెలివి తేటల కంటే కోట్లాది రెట్లు ఎక్కువ ఘనమైనది, ప్రియమైనది."

(ఖుత్బాతె తాహిర్ సంపుటి 1 పుట 368 ముద్రణ 2007 భారత్)

సోదరీమణులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఉత్తరాధికారుల హస్తమున బైఅత్ చేసిన మనము వారి ఉపదేశముల ప్రకారము తమ జీవితములను మరల్చుకోవలెను. అన్ని రకాల ఆచారములు, తుచ్ఛ కోరికలను వీడి కేవలం అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే మనము జీవితము గడపవలెను. ఒక పవిత్ర మార్పు మన మనసులలో ఏర్పడవలెను. దాని కాంతి అన్ని వైపులలో వ్యాపించవలెను. ఇస్లామీయ శుభములకు మనము ఆదర్శముగా నిలువవలెను. ఆమోదము, సహాయము పొందినవారిలో మనము చేరుదుము గాక!

శాసన పునరుద్ధరణ, క్రొత్త భూమి, క్రొత్త ఆకాశమును స్థాపించుట కొరకు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. పాత భూమి, పాత ఆకాశమును విడిచి ప్రస్థుత నాగకరికతను పెకిలించినప్పుడే క్రొత్త భూమి క్రొత్త ఆకాశము నిర్మాణము కావచ్చును. స్వచ్ఛమైన దైవభీతితో కూడిన హజ్రత్ మహ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్మించిన నాగరికతను మనము అనుసరించవలెను.

మనోభావాలను మనము త్యాగము చేయవలెను.
పాత అలవాట్లను త్యాగము చేయవలెను.
మన కుటుంబ సాంప్రదాయలను త్యాగము చేయవలెను.
ప్రపంచ ప్రేమ హృదయము నుండి వెళ్లిపోవలెను.
అల్లాహ్ కొరకు కఠిన జీవితమును అంటీకరించవలెను.
హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.
గర్వమును వీడుటయే నిష్టాపరత అనబడును
అహంకారము, గర్వము, లోభితనపు అలవాటును వీడుము.
ఆ ప్రియుని కొరకు ఐశ్వర్య జీవితమును వీడుము
కఠిన జీవితమును సంతోషముగా అంగీకరించుము
తద్వారా దేదూతల సింహాసనము అవతరించును.
అల్లాహ్ ఇష్టము కొరకు తమ ఇష్టమును వీడుము.

గౌ॥ సోదరీమణులారా!

ఇస్లాం ఒక సజీమైన ధర్మము. ఇస్లాం జీవించుటకు మనతో ఒక త్యాగము ఆశించును. అన్నిటికంటే గొప్ప త్యాగమేమనగా మనము మన కోరికలు, మనోభావాల మెడలను కోసివేయవలెను. మన జీవితములు అన్ని రకాల ఆచారాలతో పవిత్రమై అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే కావలెను. ఓ అల్లాహ్! నీవు ఈ విధముగనే చేయుము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"మనము అన్ని రకాల దురాచారములు, దురలవాట్లు, భారముల నుండి స్వతంత్రత పొందునట్లు అల్లాహ్ తఆలా చేయుగాక! అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారమగుదుము గాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను ఆచరించువారమగుదుముగాక! ఈ కాలపు ఇమామ్ నిర్ణయాధికారి, న్యాయమూర్తి బోధన ప్రకారము ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చువారమగుదుము గాక! ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుట కూడ సర్వ పుణ్యములను తమలో కలుపుకొను వంటి పుణ్యము. అన్ని రకాల దుష్టత్వములు, పనికిరాని, వృథా ఆచారములను వీడాలని దృష్టి కలిగించును. కనుక దీని వైపు ప్రత్యేక దృష్టి సారించవలెను. అల్లాహ్ అందరిని ఇందుకు అనుగ్రహించుగాక!" (ఖుత్బాతె మస్రూర్ సంపుటి 3 పుట 699,700)

కనుక ఓ లజ్న ఇమాయిల్లాహ్! ఓ అల్లాహ్ దాసిలారా! ఒక గొప్ప ఉద్దేశము కొరకు మనము పుట్టించబడినందుకు మనవెంతో అదృష్టవంతులము. మనము ప్రపంచములో ఒక గొప్ప ఉద్యమము సృష్టించవలసి యున్నది. మానవ స్వభావాన్ని మనము మరొకసారి దురాచారముల మైలము నుండి పవిత్రము చేసి గొప్ప జన్మ వరకు చేర్చవలసి యున్నది. ఈ ప్రపంచములో మనము ప్రత్యేకం. ఈ ప్రత్యేకతలోనే మన సఫలము గలదు. రండి మనము మన యజమానిని అనుసరించుదాం. మూర్ఖత్వ దురాచారములు, అన్యారాధనతో కూడిన ఆచారమును, ప్రతి అనవసర ఆచారమును మన పాదముల క్రింద నలుగదొక్కుతాం. మనము ప్రపంచమును అనుసరించకూడదు. ప్రపంచము మనలను అనుసరించును. ఓ మసీహుజ్జమాన్ వృక్షపు నశ్యశ్యాముల శాఖలారా! నేడు ప్రపంచ జీవితము మనతో ముడిపడియున్నది. దైవేతర భయముతో స్వతంత్రత పొంది ఖుర్ఆన్ ఆచారములు, శాశ్వతమైన వాటిని అనుసరించు ప్రతి స్త్రీ అనుసరించును. ఇన్ షా అల్లాహ్. సోదరీమణులారా! ఆచారముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"నేడు మేము చాలా స్పష్టముగా తెలుపుచున్నాము. అన్యారాధన, దురాచార పద్ధతులను వీడి ఇస్లాం మార్గమును అవలంభించుటయే సన్మార్గమనబడును. తద్వారా మానవుడు నేరుగా స్వర్గములో ప్రవేశించును. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో చెప్పిన, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గదర్శనము నిర్ణయించిన దారి నుండి అటు ఇటు కదలకూడదు. సరిగ్గా అదే మార్గమున నడువుము. దానికి వ్యతిరేకంగా మరో మార్గమును అనుసరించకుము."

(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 1 పుట 84)

ప్రియమైన సోదరీమణులారా! ఇస్లాం ఒక సజీమైన ధర్మము. ఇస్లాం జీవించుటకు మనతో ఒక త్యాగము ఆశించును. అన్నిటికంటే గొప్ప త్యాగమేమనగా మనము మన కోరికలు, మనోభావాల మెడలను కోసివేయవలెను. మన జీవితములు అన్ని రకాల ఆచారాలతో పవిత్రమై అల్లాహ్ తఆలా కొరకు మాత్రమే కావలెను. ఓ అల్లాహ్! నీవు ఈ విధముగనే చేయుము. ఆమీన్ యా రబ్బుల్ ఆలమీన్.

**వ ఆఖిరు దావానా అనిల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్**

(8వ పేజి తరువాత చదువుము. )

మనందరము నిజమైన అహ్మదీయులు అగుటకు, వారి (అ) బోధనలను ఆచరించువారిగా అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించువారమగుదుము గాక! అతని ప్రీతిని పొందువారమగుదుము గాక! తమను సంస్కరించుకొను వారమగుదుము గాక! తమ విద్యను పెంపొందించుకొను వారమగుదుము గాక! అల్లాహ్ తఆలా దాసుల హక్కులను చెల్లించు వారమగుదుము గాక!

ఇప్పుడు పాకిస్తాన్ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయగలరు. పాకిస్తానీయులు స్వయముగా తమ కొరకు కూడ ప్రార్థన చేయవలెను. అల్లాహ్ తఆలా వారిని ప్రతి నష్టము నుండి రక్షించవలెను. దేశములో అంతర్గతంగా ఏర్పడిన అశాంతి నుండి కూడ అల్లాహ్ దేశమును రక్షించుగాక! ఇప్పుడు అతి వేగంగా ప్రపంచము యుద్ధము వైపు వెళ్ళుచున్నది. కనుక ప్రపంచము కొరకు కూడ దుఆ చేయగలరు. రష్యా-అమెరికా ఇరువురు సన్నాహాలలో నిమగ్నమైనది. వాస్తవానికి వీరు పైచేయి సాధించుకోదలచినారు. కాని పీడితల హక్కులు చెల్లించుటకని ప్రజలకు చెప్పుచున్నారు. పీడితుల హక్కులు ఇప్పించాలనే సాకుతో ముస్లిం దేశములను వీరు నాశనం చేయదలచినారు. అల్లాహ్ తఆలా ముస్లిములకు సత్బుద్ధి ప్రసాదించుగాక! ఇతరులతో సహాయము పొందే బదులు వీరు తమ తీర్పులు తామే తీసుకొందురుగాక! ముస్లిములు ఈ హింసలో పాల్గొనే బదులు ఇస్లాం నిజమైన బోధన మేరకు ప్రేమ, అనురాగము, సోదరభావ విద్యను పాటించుచు అల్లాహ్ తఆలా హక్కు చెల్లించువారగుదురు గాక!

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు ముఖ్యగమనిక:-**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో బదర్ తెలుగు వార పత్రిక వార్షిక చందాను పెంచడం జరుగుతుంది. నూతన మార్పుల తరువాత ఈ పత్రిక వార్షిక చందా 500 రూ॥ గా నిర్ణయించడమైనది. ఈ నిర్ణయిత చందా ఏప్రిల్ 2018 నుండి అమలులోకి వచ్చును. పేపర్. ప్రచురణ, తంతి తపాల మొ॥ వాటి ఖర్చులు పెరిగినందున తప్పని పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోబడింది. కావున బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు చేయు విన్నపం ఏమనగా ఈ సంవత్సరం నుండి నూతనంగా నిర్ణయించబడిన చందాను చెల్లించుటకు ప్రయత్నించగలరు. అదే విధముగా బదర్ వార పత్రిక సంచాలకులకు, ప్రతి నిధులకు తెలియజేయు నదేమనగా ఈ నూతన ఆర్థిక సంవత్సరము నుండి పాఠకుల వార్షిక చందాను 500 రూ॥లుగా పరిగణలోకి తీసుకుంటు వారి నుండి సేకరించగలరని విన్నపం.

ఇట్లు

**మేనేజర్ బదర్ వార పత్రిక ఖాదియాన్.**

| | | |
|---|---|---|
| EDITOR<br>SYED RASOOL NIYAZ<br>Mobile. :+91 9493113322<br>SUB EDITOR:<br>MUHAMMAD AKBAR<br>Mobile. :+91 9948692101<br>e-mail: badartel001@gmail.com | REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817<br>The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్<br>Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516<br>POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 17 MAY 2018 Issue No. 20** | MANAGER<br>NAWAB AHMAD<br>Tel : +91-1872-224757<br>Mobile. : +91 94170-20616<br>e-mail:managerbadrqnd@gmail.com<br>website:www.akhbarbadrqadian.in<br>www.alislam.org/badr |

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)


# దురాచారముల వ్యతిరేక ఉద్యమము లో అహ్మదియ్యా తల్లుల బాధ్యతలు

**ఉపన్యాసకురాలు : గౌ॥ అమతుల్ వసీ షుమాయిల ఖాదియాన్**

**(గత సంచిక తరువాత చదువుము. )**

ప్రియమైన సోదరీమణులారా! మీడియా, సమాజపు ఒత్తిడిని తట్టుకొని తమ వివాహము గురించి మన పిల్లల ఆశలు ఖుర్ఆన్, సున్నత్‌నకు కట్టుబడి యుండేటట్లు వారిని సంస్కరించు బాధ్యత అహ్మదీయ తల్లులమైన మనపై గలదు. వారికి మనము స్త్రీ అనుచరుల కథనములు వినిపించవలెను. వారి ఆలోచనా దృక్పథము కూడ పవిత్రమగుటకు వారికి పవిత్ర ఆదర్శవంతమైన సంఘటనలు వినిపించవలెను. అన్నిటికంటే ముఖ్యము స్వయముగా తల్లి ఉదాహరణే గలదు. ఎప్పుడైనా ఒక వివాహము వేడుకలో దురాచారమును లేదా చెడు సాంప్రదాయమును చూచినప్పుడు మనము వెంటనే దానికి వ్యతిరేకంగా ఉద్యమించినచో మన సంతానము కూడ ఈ ఉద్యమములో మనకు వెన్నంటే యుండును. కాని మనము స్వయముగా ఆ దురాచారములు, సమాజ ఒత్తిడికి తలొగ్గినచో మన భావి తరాలు ఆ భారములకు తలొగ్గును. మనము కూడ వృథా ఖర్చు, నృత్యములు, పాటలు, పనికిమాలిన విషయములలో నిమగ్నమైనచో నిశ్చయముగా మనము కూడ సన్మార్గము పొందిన తరువాత అధమ స్థానానికి పడిపోయిన వారమగుదుము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహ్మహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"మా పై విశ్వాసము ప్రకటించాలని నేడు మీరు మహ్ది మాహూద్‌ను అందురా....అన్ని రకాల దుమ్ము ధూళి, దురాచారములను దూరము చేసిన ఇస్లాం వాస్తవికత మనకు తెలిసినది. అయినను మనము ఇస్లాం వాస్తవికతను వీడి దురాచారములను అంటబెట్టుకొని యుందామా." (రసూమాత్ కె ముతల్లిక్ తాలీమ్ పుట 16)

ప్రియమైన సోదరీమణులారా! కానే కాదని, అల్లాహ్ ప్రమాణముగా ప్రతి దురాచారము చెడు సాంప్రదాయమును అల్లాహ్ తఆలా ప్రీతి కిరకు వీడుచున్నామని మనము ఖరాఖండిగా సమాధానము ఇవ్వవలెను.

"తర్కె రజాయె ఖువైష్ పై మర్జియె ఖుదా"

అనగా మా కోరికలన్నిటిని మేము అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు విడిచిపెట్టెదను.

ప్రియ సోదరీమణులారా! మనమిప్పుడు మరణ సందర్భము గురించి కూడ ఇస్లాం బోధించిన దానిని కూడ పరిశీలించుదాం. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో తమ ప్రియుల గురించి ఇట్లనెను. "**ఇజా అసాబత్‌హుమ్ ముసీబతున్ ఖాలూ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్**" (అల్ బఖరహ్:157) అనగా వారికి ఏదైనా ఆపద ఎదురైనప్పుడు వారిట్లందురు. మేము అల్లాహ్ వారమే. అతని వైపే తిరిగి వెళ్లి పోయెదము. మరణించిన సందర్భమున ఇస్లామీయ బోధనలతో రుజువైన విషయములిట్లు గలవు. అందులో స్నానమాచరించుట, వస్త్రధారణ, అంత్యక్రియ ప్రార్థన, సమాధి చేయుట, మృతుని కొరకు చేయు దుఆలో పాల్గొనుట. దుఃఖము వలన కన్నీరు వచ్చినచో ఇబ్బంది ఏమియును లేదు. కాని గట్టిగా రోధించుట సమంజసము కాదు. ప్రవక్త సున్నత్ ఇట్లు గలదు. "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కుమారుడు మృతి చెందినప్పుడు వచ్చిరి. అప్పుడు వారు కన్నీమున్నీరై యుండిరి. అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ గారు ఆశ్చర్యమును వ్యక్తపరచగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "ఓ ఔఫ్ కుమారుడా! ఇది దయ కరుణ." వారి కన్నీరు పారుతూనే యుండగా వారిట్లనిరి. కనులు కన్నీరు కార్చును, హృదయము దుఃఖమును వ్యక్తపరచును. కాని మన పోషకుడు అల్లాహ్‌కు ఇష్టమున్నదే మనము అందాము." (బుఖారి-హదీఖతుస్సాలిహీన్ పుట 557) ఇదొక గొప్ప ఆదర్శము మనందరికి ఆచరించదగ్గది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్త్రీలతో బైఅత్ తీసుకునే సందర్భమున ఏడ్చేటప్పుడు తమ ముఖమును కొట్టుకోరని, గట్టిగా ఏడ్వరని, తమ యద బాదుకోరని, తమ కేశములు విప్పివేయరని ప్రతిజ్ఞ చేయించేవారు.

(బుఖారి, ముస్లిం, అబూదావూద్ కితాబుల్ జనాయిజ్ ఫిన్నూహ్, హదీఖతుస్సాలిహీన్ పుట 559)

తమ విధేయార్హులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణలోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ నిబంధనలో తనను నమ్మేవారితో ఇట్లు ప్రతిజ్ఞ చేయించిరి.

"అల్లాహ్ ఇష్ట ప్రకారము నడుచుకొనును". ఈ సందర్భమున కొనసాగుచున్న కొన్ని దురాచారములను వారు రద్దు చేసిరి. ఖుల్, ఖతమ్ ఖుర్ఆన్, ఫాతిహా ఖ్వాని, చహ్‌లుమ్, ఉర్స్, పవిత్ర ఖుర్ఆన్, సున్నత్ ద్వారా రుజువు కాని ప్రతి ఆచారమును వారు రద్దు చేసిరి. వారిట్లనిరి. "ఎవరైనా చనిపోయినచో వివిధ రకాల దురాచారములు చేస్తారు. దురాచారములను చేసేటప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవిధేయత వహించడమే కాక వారిని అగౌరవానికి కూడ గురి చేస్తారు...అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శాసనము సరిపోదని భావించుచున్నారు. సరిపోవునని భావించినచో తమ వద్ద నుండి ఈ క్రొత్త క్రొత్త ఆచారములను ఎందుకు ఆవిష్కరింతురు".

(మల్ఫూజాత్ సంపుటి 3 పుట 316)

కావున దైవ ప్రవక్త గౌరవమునకు మనమిట్లు ప్రతిజ్ఞ చేయవలెను. ఓ మా యజమాని! ఇక ముందు వివాహమైనను, మరణమైనను, ఏది ఏమైనప్పటికి నీ బానిసత్వమును స్వీకరించినప్పుడు మేము ప్రపంచములోని ఇతర ప్రతి బానసత్వము నుండి స్వతంత్రత పొందాము. మీరు కోరినదే మేము చేయుదుము.

అల్లాహ్ ప్రమాణముగా మా హృదయముల నుండి దైవేతర
చిత్రములన్ని అంతమైనవి
నీ చిత్రమును మా హృదయములో మేము పెట్టుకున్నప్పటి నుండి

ఓ నా ప్రియమైన సోదరీమణులారా! పుట్టుక, మరణము, వివాహము సందర్భములే కాక జీవితములోని ప్రతి సందర్భమున షైతాన్

**(10వ పేజిలో చదువుము. )**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz